

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 27 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 28, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# పాత్రికేయ వృత్తిని పాతరేస్తారా ?





**రాజ్యాంగంలోని ఫోర్త్ పిల్లర్ పై పగబడుతున్నారు.**

**నాల్గవ అంతస్తుకు .... నామరూపం లేకుండా చేయాలనుకుంటున్నారు**

**జర్నలిస్టులను నశింపచేయాలనే కుట్రలు పన్నుతున్నదెవరు**

**జీవో నెంబర్ 252ను సిద్ధపరచి సమీకరించిన పెద్దమనిషి ఎవరు**

**నికర్సైన జర్నలిజం చేయడం అంటే పార్ట్ టైం రాజకీయం చేయడం అనుకుంటున్నారా**

**అక్రిడేషన్స్ అనేవి జర్నలిస్టుల హక్కులు**

**పాత్రికేయ వ్యవస్థపై ఒక్కసారిగా అక్కాసు వెళ్లగత్తిన ప్రభుత్వం**

**రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పూర్వం జర్నలిస్టుగా పనిచేశారు ఆ మాత్రం తెలియదా**

**సదువురాని సారు జర్నలిస్టులను శాసిస్తున్నాడు**

**అధికారం ఉంది కదాని అవమానిస్తారా**

**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ఏ ప్రభుత్వమైనా ప్రశ్నించబడితేనే పదునెక్కిన ప్రజా సేవ చేస్తుందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కులను కాలరాస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త జీవో నెం. 252 ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా 13,834 అక్రిడేషన్ కార్డులను కోల్పోవాల్సి వస్తుందని తీవ్రంగా మనోవేదన చెందారు. రాజకీయ నాయకులు శాసనసభ్యులను మొదలుకొని మంత్రుల వరకు నెలవారీగా లక్షల రూపాయల సొమ్మును జీతాల్లో తీసుకుంటూ పైగా అలవెన్స్ లతోపాటు ప్రభుత్వ సొమ్మును చాలా చోట్ల గండి కొడుతున్న సందర్భాలు వేళల్లో కలవన్నారు. జర్నలిస్టులు అనేసరికి చిన్న చూపు చూస్తూ ఎలాగైనా వాళ్లను అణిచివేయాలని ఆగం చేయాలని వాళ్ల జీవితాలను చిందరవందరకు గురిచేసి సమాజంలో ఎందుకు అక్కరకు రాని వాళ్లుగా చూపించాలని కుట్రపన్నిన మంత్రి ఎవరంటూ సూటిగా ప్రశ్నించారు. పార్ట్ టైం రాజకీయాలు చేసుకుంటూ జీవితంలో లక్కు కలిసి మంత్రి ఐనంత మాత్రాన జర్నలిస్టుల జీవితాలను ఆగం చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. వ్యాపారాల పేర్ల మీద వేలకోట్లను దోచుకునే మీరు అధికారం అనే సమయం దక్కిందని ప్రభుత్వానితో సంబంధం లేకుండా ముఖ్యమంత్రితో సంబంధం లేకుండా జర్నలిస్టులపై ఆక్కాసు వెల్లగక్కాలను కుంటున్నారు తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. నేటి 29 నుండి జరగబోయే శాసనసభ సమావేశాల్లో

- మిగతా 2లో..

## నీ పోరాటం కొనసాగించు... అనసూయకు ప్రకాశ్ రాజ్ మద్దతు

హీరోయిన్ల డ్రెస్సింగ్‌పై నటుడు శివాజీ వ్యాఖ్యలతో మొదలైన వివాదం

"మా శరీరం, మా ఇష్టం" అంటూ గట్టిగా బదులిచ్చిన అనసూయ

అనసూయకు మద్దతుగా నిలిచిన ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్

కొందరు మొరుగుతూనే ఉంటారంటూ ఘాటు వ్యాఖ్యలు చేసిన ప్రకాశ్ రాజ్

ఎవరేమన్నా తలవంచేది లేదన్న అనసూయ



వివరాలు 2లో

## మహిళా కమిషన్ విచారణకు హాజరైన సినీ నటుడు శివాజీ

మహిళలపై వ్యాఖ్యల వ్యవహారంలో నటుడు శివాజీకి నోటీసులు

వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించిన తెలంగాణ మహిళా కమిషన్

దండోరా సినిమా వేడుకలో హీరోయిన్ల డ్రెస్సులపై వివాదాస్పద వ్యాఖ్యలు

2



## ఈ నెల 29న అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్న కేసీఆర్!

అసెంబ్లీ సమావేశాల అనంతరం బీఆర్ఎస్ బహిరంగ సభలు

ముఖ్య నాయకులతో కేసీఆర్ సమావేశం

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల తదుపరి కార్యాచరణపై మంతనాలు



వివరాలు 2లో

## హైదరాబాద్‌లో న్యూఇయర్ వేడుకలపై కఠిన ఆంక్షలు..

### రాత్రి 1 గంటకే డెడ్‌లైన్!

కొత్త సంవత్సరం వేళ 'జీరో డ్రగ్స్' లక్ష్యమన్న సజ్జనార్

పబ్‌లు, రెస్టారెంట్లు కచ్చితంగా రాత్రి 1 గంటకు మూసివేయాలని స్పష్టీకరణ

డ్రగ్స్ కేసుల్లోని నిందితులపై నిఘా ఉంచినట్లు తెలిపిన సజ్జనార్

2



## 2026లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవులు ఇవే!

2026 సంవత్సరానికి తెలుగు రాష్ట్రాల బ్యాంక్ సెలవుల జాబితా విడుదల

ప్రాంతీయ పండుగల కారణంగా ఏపీ, తెలంగాణ సెలవుల్లో స్వల్ప తేడాలు

జాతీయ సెలవులతో పాటు పండుగలకు కూడా బ్యాంకులకు హాలిడేస్

ప్రతి నెలా రెండో, నాలుగో శనివారాలు, ఆదివారాలు అదనపు సెలవులు

ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయి

2

# 2026లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవులు ఇవే!

**2026 సంవత్సరానికి తెలుగు రాష్ట్రాల బ్యాంక్ సెలవుల జాబితా విడుదల**
**ప్రాంతీయ పండుగల కారణంగా ఏపీ, తెలంగాణ సెలవుల్లో స్వల్ప తేడాలు**
**జాతీయ సెలవులతో పాటు పండుగలకు కూడా బ్యాంకులకు హాలిడేస్**
**ప్రతి నెలా రెండో, నాలుగో శనివారాలు, ఆదివారాలు అదనపు సెలవులు**
**ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయి**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

ఆర్బీఐ 2026 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని బ్యాంకులకు వర్తించే సెలవుల జాబితాను అధికారికంగా విడుదల చేసింది. బ్యాంకు లావాదేవీలు జరిపే కస్టమర్లు ఈ సెలవులను దృష్టిలో ఉంచుకుని తమ పనులను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించింది. జాతీయ సెలవులతో పాటు, ప్రాంతీయ పండుగల కారణంగా కొన్ని సెలవు దినాల్లో రెండు రాష్ట్రాల మధ్య స్వల్ప తేడాలు ఉన్నాయి. ప్రతి నెలా రెండో, నాలుగో శనివారాలు, అన్ని ఆదివారాలు బ్యాంకులకు సాధారణ సెలవులు కాగా, వాటికి అదనంగా ఈ పండుగ సెలవులు వర్తిస్తాయి. ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ సేవలు మాత్రం సెలవు రోజుల్లోనూ నిరంతరాయంగా అందుబాటులో ఉంటాయి. 2026లో దీపావళి నవంబర్ 8న ఆదివారం రావడం గమనార్హం.

తెలుగు రాష్ట్రాల్లో 2026 బ్యాంక్ సెలవుల పూర్తి జాబితా:

జనవరి 15: మకర సంక్రాంతి
జనవరి 26: గణతంత్ర దినోత్సవం
మార్చి 3: హోలీ
మార్చి 19: ఉగాది
మార్చి 20: రంజాన్ (ఆంధ్రప్రదేశ్)
మార్చి 21: రంజాన్ (తెలంగాణ)
మార్చి 27: శ్రీరామ నవమి
ఏప్రిల్ 1: వార్షిక ఖాతాల ముగింపు
ఏప్రిల్ 3: గుడ్ ఫ్రైడే
ఏప్రిల్ 14: డా. బీఆర్ అంబేద్కర్ జయంతి
మే 1: మే డే
మే 27: బక్రీద్
జూన్ 25: మొహర్రం (ఆంధ్రప్రదేశ్)
జూన్ 26: మొహర్రం (తెలంగాణ)
జులై నెలలో ప్రత్యేక సెలవులు లేవు
ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం
ఆగస్టు 25: మిలాద్ ఉన్ నబీ (ఆంధ్రప్రదేశ్)
ఆగస్టు 26: మిలాద్ ఉన్ నబీ (తెలంగాణ)
సెప్టెంబర్ 4: శ్రీకృష్ణ జన్మాష్టమి
సెప్టెంబర్ 14: వినాయక చవితి
అక్టోబర్ 2: మహాత్మా గాంధీ జయంతి
అక్టోబర్ 20: విజయదశమి
నవంబర్ 24: గురునానక్ జయంతి (తెలంగాణలో మాత్రమే)
డిసెంబర్ 25: క్రిస్మస్

# నీ పోరాటం కొనసాగించు... అనసూయకు ప్రకాశ్ రాజ్ మద్దతు

**హీరోయిన్ల డ్రెస్సింగ్‌పై నటుడు శివాజీ వ్యాఖ్యలతో మొదలైన వివాదం**
**"మా శరీరం, మా ఇష్టం" అంటూ గట్టిగా బదులిచ్చిన అనసూయ**
**అనసూయకు మద్దతుగా నిలిచిన ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్**
**కొందరు మొరుగుతూనే ఉంటారంటూ ఘాటు వ్యాఖ్యలు చేసిన ప్రకాశ్ రాజ్**
**ఎవరేమన్నా తలవంచేది లేదన్న అనసూయ**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హీరోయిన్ల డ్రెస్సింగ్‌పై నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలతో మొదలైన వివాదం సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో నటి అనసూయ భరద్వాజ్‌కు ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ తన మద్దతు తెలిపారు. విమర్శలపై ఆయన ఘాటుగా స్పందించారు. "సంస్కారులు అని చెప్పుకునే వాళ్లను మొరుగుతూనే ఉండనివ్వండి. అది వారి నీచమైన మనస్తత్వం. నువ్వు మాత్రం తల ఎత్తుకుని నిలబడు డియర్ అనసూయ, మేమంతా నీతోనే ఉన్నాం... నీ పోరాటం కొనసాగించు. నీకు మరింత శక్తి చేకూరాలి" అని ప్రకాశ్ రాజ్ ట్వీట్ చేశారు. ఇటీవల నటుడు శివాజీ హీరోయిన్ల వస్త్రధారణపై చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై అనసూయ స్పందిస్తూ "మా శరీరం, మా ఇష్టం" అంటూ గట్టిగా బదులిచ్చారు. ఈ నేపథ్యంలో ఆమెపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలైంది. దీనిపై మరోసారి స్పందించిన అనసూయ, "ఏది ఏమైనా నేను ఎప్పుడూ తల ఎత్తుకొనే ఉంటాను. నన్ను ఎవరూ ఏమీ చేయలేరు. సమాజంలో వినిపించని, పట్టించుకోని ఒక వర్గం గొంతుకను నేను వినిపిస్తున్నాను" అని తన వైఖరిని స్పష్టం చేశారు.

# మహిళా కమిషన్ విచారణకు హాజరైన సినీ నటుడు శివాజీ

**మహిళలపై వ్యాఖ్యల వ్యవహారంలో నటుడు శివాజీకి నోటీసులు**
**వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించిన తెలంగాణ మహిళా కమిషన్**
**దండోరా సినిమా వేడుకలో హీరోయిన్ల డ్రెస్సులపై వివాదాస్పద వ్యాఖ్యలు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

సినీ నటుడు శివాజీ ఇవాళ తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. మహిళల వస్త్రధారణపై ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో కమిషన్ ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఇటీవల జరిగిన 'దండోరా' సినిమా వేడుకలో నటుడు శివాజీ హీరోయిన్ల దుస్తుల గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆయన ప్రసంగం మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ఉందంటూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన తెలంగాణ మహిళా కమిషన్, దీనిని సుమోటో కేసుగా స్వీకరించింది. ప్రాథమిక విచారణ జరిపిన అనంతరం శివాజీ వ్యాఖ్యలు మహిళల పట్ల అవమానకరంగా ఉన్నాయని నిర్ధారించుకుని ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 27న వ్యక్తిగతంగా కమిషన్ ఎదుట విచారణకు హాజరు కావాలని ఆయన్ను ఆదేశించింది. కేవలం నోటీసులతోనే ఈ అంశాన్ని వదిలిపెట్టకుండా దీనిపై లోతైన విచారణ జరపాలని కమిషన్ నిర?యించినట్లు సమాచారం.

# పాత్రికేయ వృత్తిని పాతరేస్తారా ?

మొదటి పేజీ తరువాయి

రాజకీయ నాయకులు ఎన్నికల్లో పోటీ చేసే ముందు విద్యా అర్హతలు పాటించాలని కనీస విద్యార్హత పీజీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేయాలని అప్పుడు గాని జర్నలిస్టులపై కక్షగట్టిన మంత్రి విద్యార్హతలు బయటపడగలవన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పూర్వము జర్నలిస్టు వృత్తిని కొనసాగించి సమాజం నుండి ఎంతో నేర్చుకున్నారని ఒక జర్నలిస్టు సీఎం కాగా లేనిది తన కుటుంబ సభ్యులుగా భావించే రాష్ట్ర జర్నలిస్టు వర్గాన్ని విభాగించి కక్షగట్టి నాశనం చేయాలనుకునే మంత్రి మోసాలను ఎలా నమ్ముతారంటూ ప్రశ్నించారు. మొన్నటికి మొన్న జర్నలిస్టుల హక్కుల కోసం ఆరోగ్యాల కోసం మెరుగైన వైద్యం అందించుట కొరకు కార్పొరేట్ వైద్యాన్ని సైతం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారి యోగక్షేమాలను ఆరోగ్య భద్రతలను కాపాడడం కోసం ప్రభుత్వం తీవ్రమైన కృషి చేస్తుందని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి నేడు తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కులు సమూలంగా నాశనం చేయబడుతుంటే ఎందుకు స్పందించడం లేదంటూ గుర్తు చేశారు. ప్రతి రాజకీయ నాయకుడు పేపరు టీవీలు పెట్టుకున్నాక సాధారణ జర్నలిస్టులు ఏ విధంగా వాళ్ల ఉనికిని కాపాడుకోగలరన్నారు. రాజకీయ నాయకులను ప్రశ్నిస్తున్నప్పుడే ప్రజాసేవకు కట్టుబడి పని చేయగలరని జర్నలిస్టు అనే వృత్తి సమాజాన్ని రక్షించుకునే భాగంలో ప్రభుత్వాలను గాని ప్రతిపక్షాలను గాని ప్రశ్నిస్తూనే ఉంటుందని అది భారత రాజ్యాంగంలోని నాలుగవ అంతస్తు కల్పించిన హక్కులని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని నిండుగా మోసింది జర్నలిస్టులమైన మేము కాదా అంటూ ప్రభుత్వానికి గుర్తు చేశారు. రాష్ట్ర సాధనలో ముందుండి పోరాడింది మేమే కదా అంటూ గుర్తు చేశారు. సమైక్యవాదుల కుట్రలను ఎదుర్కొని వాటిని చేదించి తెలంగాణ వాదులను తెలంగాణ జేఏసీ నాయకులను తెలంగాణ ప్రజలను ఐక్యపరిచి ఆయత్తపరిచింది మేమే కదా అన్నారు. కరోనా సమయంలో రాష్ట్రమంతా అతలాకుతలం ఐనప్పుడు ఎంతోమంది జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయి వార్తలు సేకరించి ప్రభుత్వాలకు ప్రజలకు సమాచారం అందించిన మాట వాస్తవం కాదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12వ సంవత్సరం నడుస్తుండగా ఇప్పటివరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు గాని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గాని అనుకున్న స్థాయిలో ప్రభుత్వం నుండి ఆర్థిక లాభాలు కానీ జర్నలిస్టుల భీమాకు ప్రభుత్వాలు కట్టుబడి ఉండడం కానీ ఏమాత్రం జరగనప్పటికీ జర్నలిజం అనే వృత్తిపై మక్కువతో విశ్వాసంతో ఆత్మగౌరవంతో పనిచేస్తున్నామే తప్ప ఆస్తులు సంపాదించుకోవాలని పలుకుబడిని పెంచుకోవాలని వక్రమార్గాల గుండా వ్యాపారాలు చేయాలనో, క్లాస్ 1 కాంట్రాక్టర్లుగా చలామణి కావాలనో ఏమాత్రం లేదన్నారు. ఎంచుకున్న వృత్తికి తలవంపులు రాకుండా నికర్సైన జర్నలిజాన్ని జనాలకు అందీయడం కోసం పస్తులుండి నిద్రాహారాలు మాని వృత్తి నిర్వహిస్తున్నామని దానిని ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమన్నారు. ప్రతిపక్షాలకు సంబంధించిన మీడియాను అడ్డం పెట్టుకొని, ఆంధ్ర మీడియాను అడ్డం పెట్టుకొని తెలంగాణ మీడియా ప్రతినిధులను తెలంగాణ జర్నలిస్టులను అవమానపరచడం అణిచివేయడం హక్కులను కాలరాయడం ప్రభుత్వానికి తగదన్నారు. ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలను వ్యతిరేకిస్తూ అవమానపరచడం మా వృత్తి కాదు గాని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి తన అధికార హక్కులను ఉపయోగించి రాష్ట్రంలో ఏర్పాటు చేయబడిన జీవో నెంబర్ 252 ను తక్షణమే సవరిస్తూ గ్రామస్థాయి జర్నలిస్టులను మొదలుకొని రాష్ట్రస్థాయి జర్నలిస్టు వరకు మేలు చేసి జర్నలిస్టుల పాలిట జవాబుదారినిగా తన హృదయతను చాటుకోవాలన్నారు. వ్యాపారాలు చేసే నాయకులు వేలకోట్ల రూపాయల సంపాదించుకుంటున్నారని అలాంటి వాళ్లను ప్రశ్నిస్తున్నందునే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు గడ్డుకాలం ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. రాష్ట్ర మంత్రిగా ప్రజా పాలన పదానికి అర్థమేమిటో తెలుపాలన్నారు. ప్రజా పాలనలో జర్నలిస్టులపై ఇంతగా పగబట్టడం ఎప్పుడూ చూసి ఉండలేదన్నారు. ప్రజాస్వామ్య రక్షణ దారులను హీనంగా అవమానపరచడం సరైనది కాదన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడమే ప్రభుత్వం లక్ష్యమా అంటూ సూటిగా అడిగారు. పాత్రికేయులపై ఆంక్షలు విధించే ముందు వాళ్ల జీవిత విధానాలు, జీవనం కొనసాగిస్తున్న దయనీయమైన పరిస్థితులను ప్రభుత్వం తప్పకుండా పరిగణలోకి తీసుకోవాలన్నారు. సాధారణ జర్నలిస్టుల జీవితాలను అంధకారంలోనికి నెట్టి ఆగంపాలు చేయొద్దన్నారు. జర్నలిస్టు వృత్తిని అవమానపరిస్తే సహించేది లేదన్నారు. జర్నలిస్టుల కడుపుపై కొట్టిన, వీపుపై కొట్టిన భరిస్తాం కానీ పాత్రికేయ వృత్తిపై పాత్రికేయ హక్కులపై కొట్టకండి అంటూ వాటిని తట్టుకునే శక్తి పేద బిడ్డలైన జర్నలిస్టులకు లేదన్నారు. అధికారం ఉంది కదా అని రాష్ట్ర మంత్రి హోదాలో జర్నలిస్టులను అవమానపరిస్తే జరగబోయే పరిణామాలకు మంత్రే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. మీకు లాగా జర్నలిస్టులకు పెద్దపెద్ద వ్యాపారాలు పెద్ద పెద్ద పరిశ్రమలు లేవని వాటితో పాటు టైం పాస్ కోసం జర్నలిస్టు వృత్తిని ఎంచుకోలేదని జీవితాలు చాలించబడుతున్న జర్నలిజాన్ని వదిలిపెట్టకుండా సమాజ పరిరక్షణ కోసం పైసా ఆశించకుండా పాటుపడే యోధులుగా ముందుకు సాగుతున్నామని మా జీవితాలను ఆగంపాలు చేయకండి అంటూ సూటిగా అడిగారు. ఇండ్లు అడిగింది లేదు స్థలాలు అడిగింది లేదు పైసలు అడిగింది లేదు కేవలం అక్రిడిటేషన్ కార్డులు మాత్రమే అడుగుతున్నామని వాటిని ప్రసాదించి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనసును చాటుకోవాలన్నారు.

**జర్నలిస్టులకు వాటిల్లుతున్న తీవ్ర నష్టం..**

నికరంగా జర్నలిస్టులు కోల్పోయే అక్రిడిటేషన్ల వివరాలు.

నియోజకవర్గాల్లో అక్రిడిటేషన్ల రద్దు వల్ల పెద్ద, మధ్య ఏ గ్రేడ్ కు చెందిన 56 పత్రికలు 19 నియోజకవర్గాల్లో కోల్పోయే అక్రిడిటేషన్లు... 6,660. ఎన్ పానల్లో ఉన్న 29 ఛానెళ్లకు 33 జిల్లాల్లో 4 అక్రిడిటేషన్ల రద్దు గతంలో ఇచ్చిన 14 నుండి 2కు కుదించడం వల్ల కోల్పోయేవి. 4,150. సర్క్యులేషన్ సీఏ సర్టిఫికేషన్ కు బదులు పీజీఆర్ఐ సర్క్యులేషన్ పరిగణలోనికి తీసుకుంటే కోల్పోయే అక్రిడిటేషన్లు 2,600. బిగ్రేడ్ లో ఉన్న 42 చిన్న పత్రికలకు ఆయా జిల్లాల్లో ప్రస్తుతం ఇస్తున్న నియోజకవర్గాల స్థాయి అక్రిడిటేషన్ల రద్దు వల్ల కోల్పోయేవి 420. ఈ విధంగా అన్ని రూపాల్లో జర్నలిస్టులు మొత్తంగా కోల్పోతున్న అక్రిడిటేషన్ల సంఖ్య 13,834. కోల్పోతున్నామని వాటివల్ల ప్రత్యక్షంగా భారాన్ని అనుభవించాల్సింది కడుపేద జర్నలిస్టులేనని మరొకసారి సీఎం రేవంత్ రెడ్డికి గుర్తు చేశారు. ఎవరి గొప్పతనం కోసమో ఎవరి వ్యక్తిగత స్వలాభం కోసమో జర్నలిస్టులను అణిచివేయాలని చూస్తున్నారో తెలియదు గాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రావడానికి మాత్రం గ్రామ స్థాయి నుండి మండల స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జర్నలిస్టుల పాత్ర 100కు 100 శాతం ఉన్నదని దానిని మరొకసారి పరిశీలించి పునసమీక్షించుకొని 252 జీవోను సవరించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వంతోపాటు సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేద జర్నలిస్టులకు వాళ్ల హక్కులకు రక్షణ కల్పిస్తూ ఆపద్బాంధవుడు కావాలని కోరారు.

# హైదరాబాద్‌లో న్యూఇయర్ వేడుకలపై కఠిన ఆంక్షలు..

**రాత్రి 1 గంటకే డెడ్‌లైన్!**
**కొత్త సంవత్సరం వేళ 'జీరో డ్రగ్స్' లక్ష్యమన్న సజ్జనార్**
**పబ్‌లు, రెస్టారెంట్లు కచ్చితంగా రాత్రి 1 గంటకు మూసివేయాలని స్పష్టీకరణ**
**డ్రగ్స్ కేసుల్లోని నిందితులపై నిఘా ఉంచినట్లు తెలిపిన సజ్జనార్**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్: 2026 నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీసులు కఠినమైన మార్గదర్శకాలను జారీ చేశారు. డిసెంబర్ 31 రాత్రి జరిగే పార్టీలు, ఈవెంట్లు తప్పనిసరిగా రాత్రి 1 గంట కల్లా ముగించాలని స్పష్టం చేశారు. నగరంలో 'జీరో డ్రగ్స్ పాలసీ'ని కఠినంగా అమలు చేయనున్నట్లు, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. వేడుకల సందర్భంగా ప్రమాదాలను నివారించేందుకు, ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌ను అరికట్టేందుకు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో విస్తృత తనిఖీలు చేపట్టనున్నారు. నగరవ్యాప్తంగా 120కి పైగా ప్రత్యేక చెక్‌పాయింట్లు ఏర్పాటు చేసి నిఘా పెంచారు. "మద్యం సేవించి వాహనం నడిపితే ఏమాత్రం ఉపేక్షించబోం. పట్టుబడిన వారి వాహనాలను సీజ్ చేయడంతో పాటు, రూ.10,000 జరిమానా, ఆరు నెలల వరకు జైలు శిక్ష విధించబడుతుంది" అని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. హోటళ్లు, పబ్‌లు, క్లబ్‌ల యాజమాన్యాలకు పోలీసులు ప్రత్యేక హెచ్చరికలు జారీ చేశారు. తమ ప్రాంగణాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల వినియోగం జరిగినా, అశ్లీల నృత్యాలకు అనుమతి ఇచ్చినా యాజమాన్యాలదే పూర్తి బాధ్యత అని తేల్చిచెప్పారు. "అలాంటి ఘటనలు జరిగితే, ఆ వేదికల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం" అని సజ్జనార్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాల్లోని డీజే సౌండ్ సిస్టమ్స్‌ను రాత్రి 10 గంటలకే నిలిపివేయాలని, ఇండోర్ ఈవెంట్లలో శబ్ద తీవ్రత 45 డెసిబెల్స్ మించరాదని ఆదేశించారు. భద్రతా చర్యల్లో భాగంగా, డిసెంబర్ 31 రాత్రి 10 గంటల నుంచి జనవరి 1 ఉదయం 5 గంటల వరకు నగరంలోని ప్రధాన ఫ్లైఓవర్లు, ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)పై వాహనాల రాకపోకలను నిషేధించనున్నారు. అయితే, విమానాశ్రయానికి వెళ్లే వాహనాలకు మినహాయింపు ఇచ్చారు. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్ వంటి ప్రాంతాల్లోనూ ఆంక్షలు అమలులో ఉంటాయి. వేడుకలు జరిగే ప్రాంతాల్లో భద్రత కోసం మఫ్టీలో షీ టీమ్స్ బృందాలను మోహరించనున్నారు. ప్రతి ఈవెంట్ వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లలో సీసీటీవీ రికార్డింగ్ తప్పనిసరి చేశారు. మరోవైపు, డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నివారించేందుకు తెలంగాణ ఫోర్-వీలర్ డ్రైవర్స్ అసోసియేషన్ ముందుకు వచ్చింది. మద్యం సేవించిన వారిని సురక్షితంగా ఇళ్లకు చేర్చేందుకు 500 క్యాబ్‌లు, 250 బైక్‌లతో ఉచిత రవాణా సదుపాయం కల్పిస్తున్నట్లు ప్రకటించింది.

# ఈ నెల 29న అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్న కేసీఆర్!

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నెల 29న శాసనసభకు హాజరయ్యే అవకాశముందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం బీఆర్ఎస్ బహిరంగ సభలు ఉంటాయని వారు తెలిపారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. వారితో వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తదుపరి కార్యాచరణపై నేతలతో చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారని సమాచారం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి కారణంగానే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి ఎప్పుడూ అన్యాయమే చేస్తోందని ముఖ్య పార్టీ నేతల సమావేశంలో కేసీఆర్ అన్నారని తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంపై బీఆర్ఎస్ పార్టీకి తప్ప మరే పార్టీకి పట్టింపు లేదని, మనకు జరుగుతున్న అన్యాయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టాలని ఆయన నేతలకు సూచించారు. ప్రజల్లోకి వెళ్లి, ఉద్యమాన్ని నిర్మిద్దామని నాయకులతో అన్నారు. నీటి హక్కులు పరిరక్షించుకునే బాధ్యత బీఆర్ఎస్ పైన ఉందని, అసెంబ్లీ వేదికగా రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై వివరిద్దామని కేసీఆర్ అన్నారని తెలుస్తోంది.

## జిల్లాలో 40కి కిలో టమాటా

**అనంతపురం,డిసెంబర్27(జై భీమ్ న్యూస్):**

జిల్లాలో టమోటా ధరలు ఆశాజనకంగా పలుకుతున్నాయి. వారం రోజులుగా కక్కలపల్లి టమోటా మార్కెట్లో కిలో గరిష్ఠ ధర రూ.40కిపైగానే పలుకుతున్నాయి. శుక్రవారం గరిష్ఠ ధర రూ.46 పలికింది. దిగుబడులు తగ్గిపోవడమే ధరల పెరుగుదలకు కారణమన్న అభిప్రాయాలు మార్కెట్ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. జిల్లా నుంచి ఎగుమతి అయ్యే ప్రాంతాల్లోనూ టమోటా దిగుబడులు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రస్తుతం టమోటాకు ధర పలుకుతున్నట్లు తెలుస్తోంది. కక్కలపల్లి మార్కెట్‌కు రెండు, మూడు వేల బాక్సులకు మించి దిగుబడులు రావట్లేదు. గతంలో ఒక్కో మండీకి పదివేలకుపైగానే టమోటా బాక్సులు వచ్చేవి. శుక్రవారం మార్కెట్‌కు 1,350 టన్నుల కాయలు మాత్రమే వచ్చాయి. కిలో గరిష్ఠంగా రూ.46తో అమ్ముడుపోయాయి. కనిష్ఠంగా రూ.20 పలుకగా.. సరాసరి రూ.34తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి తెలిపారు.

## గుంటూరు వేదికగా ప్రపంచ తెలుగు మహాసభలు

**గుంటూరు,డిసెంబర్27(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం మూడో ప్రపంచ తెలుగు మహాసభలు-2026 గుంటూరు జిల్లాలో జరగనున్నాయి. జనవరి 3, 4, 5 తేదీల్లో జరిగే ఈ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్‌హెచ్-16 పక్కనే ఉన్న శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరం ఈ వేడుకలకు ఆతిథ్యమివ్వనుంది. ఈ సభలకు తెలుగువారి అనురాగ సంగమంగా నామకరణం చేశారు. ప్రజా గాయకుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ గత కొన్ని నెలలుగా మహాసభలను విజయవంతం చేసేందుకు శ్రమిస్తున్నారు. 40 దేశాలకు చెందిన 62 తెలుగు సంఘాలకు ఇప్పటికే ఆహ్వానాలు పంపగా తాము తప్పక పాల్గొంటామని ఆయా అసోసియేషన్‌లు సమాచారం పంపాయి. మూడు రోజుల పాటు మొత్తం 22 సాహితి సదస్సులు జరుగుతాయి. 4వ తేదీన ఉత్తరాఖండ్ నుంచి వచ్చే ఆదిశంకర పీఠాధిపతుల ప్రవచనం ఉంటుంది. నాలుగు రాష్ట్రాల గవర్నర్లు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. ఎన్టీఆర్ పేరిట ప్రధాన వేదిక ఏర్పాటు చేశారు. మూడు రోజుల్లో లక్ష మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలి

**జీఓ 252 సవరణ కోరుతూ కలెక్టర్‌కు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టి.ఎస్.జే.యూ) వినతి**

**వరంగల్, 27 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ ఎం.ఎస్. నెం.252లోని లోపాలను తక్షణమే సవరించి, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టి.ఎస్.జే.యూ) నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత జీఓ 252 నిబంధనల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు, అలాగే చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వార్తలు సేకరిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనలను సరళీకృతం చేయాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, జీఓ 252లోని లోపాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి



జర్నలిస్టుకు అక్రిడేషన్ అందేలా చూడటంతో పాటు, చిన్న పత్రికల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టి.ఎస్.జే.యూ వరంగల్ జిల్లా అధ్యక్షులు కంది మోహన్, మీడియా ఇన్‌చార్జ్ అవినాష్, నాయకులు ఈద శ్రీనాథ్, మోహన్ రావు, అశోక్ తదితరులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# పింగిళి కళాశాలలో లూయిస్ పాశ్చర్ జయంతి వేడుకలు

**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**



పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (ఏ), వడ్డేపల్లి, హనుమకొండలోని సూక్ష్మజీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 2025 డిసెంబర్ 27న లూయిస్ పాశ్చర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి . ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ప్రొఫెసర్ బి. చంద్రామౌళి మాట్లాడుతూ సూక్ష్మజీవ శాస్త్ర విభాగాధిపతి డా. జి. రేణుక మేడమ్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలుపుతూ సూక్ష్మజీవ శాస్త్ర పితామహుడిగా ప్రసిద్ధి చెందిన ఫ్రెంచ్ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్, జెర్మ్ థియరీ,




పాశ్చరైజేషన్ విధానం, వ్యాక్సిన్ అభివృద్ధి వంటి రంగాలలో చేసిన విప్లవాత్మక పరిశోధనలతో శాస్త్ర, వైద్య రంగాల్లో నూతన దిశలను చూపించారు. ఆధునిక సూక్ష్మజీవ శాస్త్రం మరియు ప్రజారోగ్యానికి ఆయన చేసిన సేవలు అమూల్యమైనవిగా నిలిచాయి. ఆయన జీవితం, కృషి ప్రపంచవ్యాప్తంగా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను, ఆవిష్కరణలను ప్రేరేపిస్తున్నాయి. ఈ మహనీయుడి స్మారకార్థంగా సూక్ష్మజీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడాయి. ఈ వేడుకలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, శాస్త్రీయ అవగాహన, సృజనాత్మకత మరియు సమాజ చైతన్యాన్ని పెంపొందించే ఏడు అర్థవంతమైన కార్యకలాపాలను నిర్వహించారు. లూయిస్ పాశ్చర్ జయంతి వారోత్సవ కార్యక్రమాలు 1వ రోజు: అవగాహన కార్యక్రమం,2న వడ్డేపల్లిలోని ప్రభుత్వ పాఠశాల అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం 3వ రోజు: పీపీటీ ప్రదర్శనలు 4వ రోజు: మట్టి, నీరు గాలి నమూనాల సేకరణ 5వ రోజు టెడ్ టాక్ సెషన్ 6వ రోజు: విద్యార్థుల సెమినార్ 7వ రోజు: క్విజ్ పోటీఈ ఏడు రోజుల నిరంతర కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమ విషయ పరిజ్ఞానాన్ని మెరుగుపర్చుకోవడంతో పాటు, సంభాషణ నైపుణ్యాలు, బృందపనితనం, విమర్శాత్మక ఆలోచన సామాజిక బాధ్యతను పెంపొందించుకొనున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాపాలన విభాగాధిపతి డా. డి. రామకృష్ణ రెడ్డి, డా. లకన్ సింగ్ , డా. పి. అరుణ, ఈ. కవిత మేడమ్, జ్యోతిర్మయి , డా. బి. మహిత మేడమ్, రమేష్ , కార్యక్రమ కన్వీనర్‌గా వైష్ణవి సూక్ష్మజీవ శాస్త్ర విభాగం తదితరులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ బెట్టింగ్ అప్పుల ఉచ్చు.. యువకుడి ఆత్మహత్య

**గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మృతి**
**మృతుడి అన్న ఫిర్యాదుతో కేసు నమోదు**

**వరంగల్, డిసెంబర్ 26 (వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్)**

కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన బరుపాటి శ్రీకాంత్ (27) అనే యువకుడు ఆన్లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడి సుమారు రూ.13 లక్షల వరకు అప్పులు చేసినట్లు పోలీసులు తెలిపారు. అప్పులు ఎలా తీర్చాలనే తీవ్ర మానసిక ఒత్తిడితో బాధపడుతున్న శ్రీకాంత్, డిసెంబర్ 25 రాత్రి 7:45 గంటల సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు అతడిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించగా, పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ ఈ రోజు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై మృతుడి అన్న బరుపాటి శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కమలాపూర్ ఇన్స్పెక్టర్ ఈ. హరికృష్ణ తెలిపారు. ఆన్లైన్ బెట్టింగ్‌ల వల్ల యువత ఆర్థికంగా, మానసికంగా నష్టపోయి ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

# కాజీపేట స్థానికులకే రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఉద్యోగాలు ఇవ్వాలి

**తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**



**ఖాజీపేట, 27 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ఖాజీపేట మండల పరిధిలో అయోధ్యపురంలో ఏర్పాటు చేస్తున్న రైల్వే వాగన్ కోచ్ ఫ్యాక్టరీలో ఉద్యోగాలు స్థానికులకే కల్పించాలనే డిమాండ్‌తో తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఖాజీపేట రైల్వే ఫంక్షన్ హాల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాజీపేట పట్టణం, పరిసర గ్రామాలకు చెందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని తెలంగాణ రైల్వే జేఏసీ చైర్మన్ కోండ్ర నర్సింగరావు, కన్వీనర్ దేవులపల్లి రవీందర్ ముందుండి నడిపించారు. 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ మాట్లాడుతూ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సాధన కోసం గతంలో జరిగిన అన్ని ఉద్యమాలకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు అందించిందన్నారు. రైల్వే ఫ్యాక్టరీలో సుమారు 5,000 ఉద్యోగాలు ఉండగా, వాటిలో కనీసం సగం ఉద్యోగాలు కాజీపేట మండలానికి చెందిన యువతకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూములు ఇచ్చిన స్థానికులకు న్యాయం జరగాల్సిందేనని వక్తలు స్పష్టం చేస్తూ, స్థానిక యువతకు ఉద్యోగాలు వచ్చే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల వారికి ఉద్యోగాలు ఇవ్వడాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఐక్యంగా ముందుకు వచ్చి “మన ఉద్యోగాలు మనకే రావాలి” అనే నినాదంతో ఉద్యమాన్ని మరింత బలంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు.

# నేడు అయోధ్యకు సిఎం చంద్రబాబు

**అమరావతి,డిసెంబరు27 (జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివార) షెడ్యూల్ బిజీ బిజీగా ఉండనుంది. హైదరాబాద్ నుంచి ఉత్తరప్రదేశ్‌కు ముఖ్యమంత్రి వెళ్లనున్నారు. అయోధ్య రామ జన్మభూమిలోని శ్రీ రాముడు దర్శనం చేసుకోనున్నారు. మూడు గంటల పాటు అయోధ్యలో శ్రీ రాముని సన్నిధానంలో ఉండనున్నారు. సాయంత్రం ఐదు గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకోనున్నారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబం విదేశీ పర్యటనకు వెళ్లనుంది. ఈ నెల 30వ తేదీ ఉదయం విదేశాలకు సీఎం కుటుంబం బయలుదేరనుంది. తిరిగి జనవరి నాలుగో తేదీన రానున్నారు. వ్యక్తిగత పర్యటన కోసం సీఎం చంద్రబాబు విదేశాలకు వెళ్తున్నట్లు సమాచారం.

# ఇష్టానుసారంగా జిహెచ్‌ఎంసి డిలిమిటేషన్

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తలసాని శ్రీనివాసయాదవ్**

**హైదరాబాద్,డిసెంబరు27 (జై భీమ్ న్యూస్):**

జిహెచ్‌ఎంసిలో డీ లిమిటేషన్ పేరుతో ప్రభుత్వం, అధికారులు ఇష్టానుసారంగా డివిజన్లు ఏర్పాటు చేశారని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా, కౌన్సిల్ సమావేశాల్లో అభ్యంతరాలు తెలిపినా పట్టించుకోలేదని విమర్శించారు. హడావుడిగా డివిజన్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో ఎవరికి అర్థం కావడం లేదన్నారు. ఇకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాటతీరు మార్చుకోవాలని, స్థాయికి తగినట్లు హుందాగా వ్యవహరించాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హితవు పలికారు. శనివారం సికింద్రాబాద్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో 19 మంది లబ్ధిదారులకు షాదీముబారక్ (15), కళ్యాణ లక్ష్మి (4) ఆర్థిక సాయం చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఆచరణ సాధ్యం కాని అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకుండా వాటిని ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు ఎప్పుడు నిర్మిస్తారని పేదలు అడుగుతున్నారని వీటికి సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్లు టి.మహేశ్వరి, దీపికా, తహసీల్దార్ పాండు నాయక్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు పాల్గొన్నారు.

# రక్తదాన ప్రదాత మహేందర్ యాదవ్

**కష్టకాలాల్లో 18 సార్లు రక్తదానం చేశారు**
**అత్యవసర సమయంలో 18వ సారి ఓ?నెగిటివ్ రక్తదానం చేసిన వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ “ చిలువేరు మహేందర్ యాదవ్ “**
**మహేందర్‌ను మనస్ఫూర్తిగా అభినందించిన సిటీ గార్డ్స్ కమాండెంట డిసిపి శ్రీనివాస్**




**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా రక్తదానం చేయడంలో దూసుకుపోతున్న సిటీ గార్డ్స్ కానిస్టేబుల్స్ కష్టకాలంలో ఉన్న పేషెంట్స్ కు ఉన్నపాటుగా రక్తాన్ని దానం చేస్తూ ప్రాణాలు కాపాడుతూ ఉండడమే కాకుండా అనుకూల ప్రతికూల సమయాలలో రక్తదానం చేస్తూ ప్రజలకు పోలీస్ సేవలపై అపారమైన గౌరవాన్ని పెంచుతున్నారు. క్రమశిక్షణకు మారుపేరు కలిగిన సిటీ గార్డ్స్ కమాండెంట్ డిసిపి శ్రీనివాస్ శిక్షణలో విధులు నిర్వహిస్తున్న సిటీగార్డ్స్ బృందం సేవా కార్యక్రమాల్లో రక్తదానం కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకతను చాటుతున్నారు.వివరాల్లోనికి వెళితే విశ్వాస్ హాస్పిటల్ హన్మకొండలో చంద్రయ్య అనే పేషెంట్ కు అత్యవసరంగా ఓ? నెగిటివ్ బ్లడ్ అవసరం ఉండగా వరంగల్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సిటీ గార్డ్ లో పనిచేస్తున్న తొర్రూరు గ్రామం, పాలకుర్తి మండలం, జనగాం జిల్లాకు చెందిన చిలువేరు కృష్ణమూర్తి – మల్లమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు ఏ.ఆర్ 2009 బ్యాచ్ కానిస్టేబుల్ “ చిలువేరు మహేందర్ యాదవ్ “ కి సమాచారం ఇవ్వగానే, “ చిలువేరు మహేందర్ యాదవ్ “ వెంటనే స్పందించి జీవన్ వాలంటరీ బ్లడ్ సెంటర్ హన్మకొండలో 18వ సారి ఓ? నెగిటివ్ బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది. అనేకసార్లు రక్తదానం చేస్తూ ప్రజల ప్రాణాలు కాపాడుతున్న మహేందర్ యాదవ్ ను సిటీ గార్డ్స్ కమాండెంట్ డీసీపీ శ్రీనివాస్ తోటి కానిస్టేబుల్స్ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల కమిటీ ఎన్నిక



**బీదర్ జిల్లా ( కర్ణాటక ) జై భీమ్ న్యూస్ :**

వచ్చేనెల 26-12-2025న ఉదయం 11:30 గంటలకు, వివిధ దళిత సంస్థల తరపున డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ భవన్ షాహగంజ్ బిధాన్‌లో, ప్రతి సంవత్సరం మాదిరిగానే 26-జనవరి 2026న అంబేద్కర్ సర్కిల్ బీదర్‌లో గణతంత్ర దినోత్సవాన్ని (రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు) జరుపుకోవడానికి ప్రాథమిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కరడసమాన్న రాష్ట్ర సంస్థ సమన్వయకర్త మారుతి బౌద్ధే అధ్యక్షత వహించారు. రిపబ్లిక్ డే సెలబ్రేషన్ కమిటీ (రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు) కమిటీ ఏకగ్రీవంగా ఏర్పడింది మరియు కింది నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా అంబదాస గైక్వాడ్, అధ్యక్షుడిగా ముఖేష్ రాయ్ షహగంజ్,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉదయ నాయక్, ప్రధాన కార్యదర్శిగా సందీప్ కాంతే, ప్రధాన కార్యదర్శిగా సునీల్ సంగం, ప్రదీప్ నటేకర్, సెక్రటరీగా వినోద్ గుప్తా, మహేంద్ర కుమార్ హెూసమణి, జనార్ధన్ డైన్, కోశాధికారి రమేష్ పాశ్వాన్, సలహా కమిటీ సభ్యులుగా మారుతీ బౌద్ధే, అనిల్‌కుమార్ బెల్దార, బాబూరవ పాశ్వానా, రమేష్ డాకులగి, శ్రీపతరావు దీనె, శివకుమార్ నీలికట్టి, డాక్టర్ కాశీనాథ్ చెల్వా, దశరథ గురు, మహేశ్ గోరనాకర్, వినయకుమార్ మాలగే,రాజ్‌కుమార్ బ్యానర్, అరుణ్ పటేల్,మారుతీ కాంతి, సంజుకుమార్ మైత్రే, వినోద్ బాండేజ్, బాబూరవ మితారే, మల్లికార్జున బుద్రే, రమేష్ సాగర్, సాయి షిండే, రాహుల్ హల్లెపుర్గికర్, అంబేద్కర్ సాగర్, సతీష్ లక్కీ, ప్రశాంత భావికట్టి, అజయ్ దీనె, రాజ్‌కుమార్ జ్యోతి, సచిన్ ఉపాధ్యక్షులుగా ఉన్నారు. బ్యాండేజ్, జారెప్ప రాంపూరే, రాజ్‌కుమార్ శేరికార్, సురేష్ జోజానాకర్, నర్సింగ్ సమ్రాత, గుణవంత్ షిండే, సంజు కుమార్ జన్వాడాకర్, సుబ్బన్న కరకనల్లి, బసవరాజ్ జాడాగే,ప్రమోషన్ కమిటీ అధ్యక్షుడు,శ్రీధర్ సోమనార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ దయాళ్ ఎంపిక జరిగింది. రిపబ్లిక్ డే సెలబ్రేషన్ కమిటీ గౌరవాధ్యక్షుడు అంబదాస గైక్వాడ్ అధ్యక్షుడు ముఖేష్ రాయ్ షాహ్‌గంజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ నాయక్, ప్రధాన కార్యదర్శి సందీప్ కాంటే, సునీల్ సంగం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

# భారీగా పెరిగిన బంగారం ధరలు

**హైదరాబాద్,డిసెంబర్27(జై భీమ్ న్యూస్):**

వెండి, బంగారం ధరలు మరోమారు భారీగా పెరిగాయి. వరుసగా రోజూ వేలల్లో పెరుగూత పోతున్నాయి. తాజాగా కిలో వెండి ధర రూ.2.50 లక్షలకు చేరింది. నెల రోజుల్లోనే దాదాపు రూ.80 వేలు పెరగడం గమనార్హం. 10 గ్రాముల బంగారం 24 క్యారెట్ల ధర రూ.1.43 లక్షలు, 22 క్యారెట్ల ధర రూ.1.31 లక్షలుగా ఉంది. అమెరికాలో ద్రవ్యోల్బణం అంచనాల కంటే తగ్గిన నేపథ్యంలో, తదుపరి సమీక్షలోనూ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధిస్తుందనే అంచనాలు పెరిగాయి. ఆర్థిక అనిశ్చితులు తొలగకపోవడంతో, సుస్థిరమనే భావనతో విలువైన బంగారం, వెండి పైకి పెట్టుబడులు తరలివస్తూనే ఉన్నాయి. గిరాకీకి తగ్గట్లు వెండి సరఫరా లేదని, అందువల్ల ధరలు పెరుగుతాయనే అంచనాలను దృష్టిలోపెట్టుకొని ఎక్కువమంది వెండిపై పెట్టుబడులు పెడుతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక ఈ ఏడాది ఇప్పటికే పుత్తడి ధర దాదాపు 70 శాతానికి పైగా ఎగబాకింది. 1979 తర్వాత ఇదే అతిపెద్ద వార్షిక లాభమని నిపుణులు చెబుతున్నారు. 2026 ప్రారంభంలోనూ ఈ లోహాల ధరల పరుగు కొనసాగొచ్చని అంచనా వేశారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు ఈ పెరుగుదలకు కారణమవుతున్నాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# మద్ది మేడారం జాతరను పటిష్టంగా నిర్వహించాలి

**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి : జిల్లా కలెక్టర్**



**వరంగల్, డిసెంబర్ 27, 2025 (జై భీమ్ న్యూస్)**

నల్లబెల్లి మండలంలోని మద్ది మేడారంలో వచ్చే జనవరి 28 నుంచి 30 వరకు జరిగే జాతరను భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జాతర నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జాతర సమయంలో భక్తుల భద్రత, సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని స్పష్టం చేశారు. జాతరకు సంబంధించిన రోడ్ల అభివృద్ధి పనులు, ఆలయ పరిసరాల శుభ్రత, కలరింగ్ పనులు, తగినంత లైటింగ్ ఏర్పాటు, అత్యవసర పరిస్థితుల కోసం మెడికల్ క్యాంపుల ఏర్పాటు, త్రాగునీటి సరఫరా, వాహన రద్దీ నివారణకు ప్రత్యేక పార్కింగ్ స్థలాల కేటాయింపు వంటి అంశాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ విస్తృతంగా చర్చించారు. జాతర నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేసి జిల్లా రెవెన్యూ అధికారికి వెంటనే సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. నిర్ణీత కాలవ్యవధిలో అన్ని పనులు పూర్తయ్యేలా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన వాతావరణంలో జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, జిల్లా రోడ్లు భవనాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఇజ్జగిరి, జిల్లా ప్రాజెక్టు అధికారి కల్పన, ప్రధాన పూజారి దురిశెట్టి నాగరాజు, రెవెన్యూ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మోత్కూర్‌లో ఆటో బోల్తా... మానవత్వం చాటుకున్న యువకుడు

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**



వికారాబాద్ జిల్లా దోమ మండలం మోత్కూరు గ్రామంలో శనివారం ఉదయం మోత్కూరు పెద్ద గేట్ నుంచి ఊళ్లోకి వస్తున్న ఆటో బోల్తా పడింది. స్థానికుల సమాచారం ప్రకారం ఊరూరు తిరుగుతూ నూకలు, వడ్లు కొనుక్కొని వెళ్ళే వ్యక్తి ఊళ్ళోకి వెళ్తుండగా ఆటో అదుపు తప్పి జంక్షన్ సమీపంలో రోడ్డు కిందకు దూసుకెళ్ళింది. ఆ వ్యక్తి గాయాలతో స్పృహ లేకుండా పడిపోయాయని అన్నారు. అంబులెన్స్ ఫోన్ చేయగా.. ఆలస్యం అవుతుందని తెలిసి అదే గ్రామానికి ఎస్సీ కాలనీకి చెందిన ఎర్ర శ్రీనివాస్, ఎర్ర నరేష్ అనే ఇద్దరు యువకులు ఓ ట్రాలీ ఆటో సహాయంతో హాస్పిటల్ కు తీసుకెళ్లారు. నరేష్ అనే వ్యక్తి గాయాలైన బాధితున్ని ఒళ్ళో పడుకోబెట్టుకొని వెనకాల కూర్చొని హాస్పిటల్ కు తీసుకెళ్లాడు. ఈ సంఘటన చూసిన ప్రయాణికుల మనసు గెలిచాడు ఆ యువకుడు, స్థానికులు మాట్లాడుతూ.. ఇలాంటి పరిస్థితులు చూసినప్పుడే మనుషుల్లో మానవత్వం ఇంకా బ్రతికే ఉంది అని అనిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. మానవత్వం చాటడానికి వయసు, హోదా, చిన్న పెద్ద, అవసరం లేదు, తోటి వారికి సహాయం చేయడం దేవుడిచ్చిన వరం అని కృతజ్ఞతలు తెలిపారు.

# సిద్దిపేట జిల్లాలో పులి సంచారం

**అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక**

**సిద్దిపేట,డిసెంబరు27 (ఆర్ఎన్ఎ):**

సిద్దిపేట జిల్లాలో పులి సంచారంతో జనం బిక్కుబిక్కుమంటున్నారు. మిరుదొడ్డి మండలం అందె, కొండాపూర్, తొగుట మండలం వరదరాజుపల్లి, గోవర్ధనగిరి ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్టు అటవీ అధికారులు గుర్తించారు. పాద ముద్రల ఆధారంగా పులి సంచారాన్ని గమనించిన అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పులి సంచరిస్తున్న విషయం తెలియగానే ఈ ఊళ్లకు పక్కనే ఉన్న గోవర్ధనగిరి, ముత్యంపేట్, మిరుదొడ్డి మండలం అందె, కొండాపూర్ గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పులి సంచరిస్తున్న ప్రాంతాల ప్రజలకు పులి సంచారంపైన ఫారెస్ట్ అధికారి సందీప్ కుమార్ మాట్లాడుతూ.. నిన్న ఇక్కడ పులి కాలి ముద్రలు కనిపిస్తున్నాయని సమాచారం వచ్చిందని.. దీంతో సిద్దిపేట రెంజ్ సిబ్బంది, మా సిబ్బంది అనుమానస్పదమైన స్థలాన్ని వెతకడం జరిగింది. ఇది మన వరదరాజుపల్లి శివారులో ఒక పోలంలో అనుమానస్పదంగా పాదముద్రలు కనిపించాయి. నిన్న రాత్రి నుండి దర్యాప్తు చేయడం జరిగిందని.. దాని కదలికలు ఇక్కడే కనిపించాయని.. మేము మూడు టీంలుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు. ఇక్కడి నుంచి సిద్దిపేట మండలం తోర్నాల గ్రామం దిక్కు పోయినట్టు ఉందని అక్కడ కుడా పాద ముద్రలు కనిపిస్తున్నాయని తెలిపారు. పులితో అందరూ జాగ్రత్తగా ఉండాలని రైతులు పొలాల కాడికి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని తమ జీవాలను సాయంకాలం తమవెంటే ఇంటికి తీసుకరావాలని ఆయన చెప్పారు.

# దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడమే లక్ష్యం


**ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ శిబిరం ప్రారంభించిన మంత్రి**

**వరంగల్, 27 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి, స్వావలంబన దిశగా నడిపించడమే లక్ష్యంగా ఉచితంగా కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర దేవాదాయ%-%అటవీ%-%పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆధ్వర్యంలో, ఆలయ ఫౌండేషన్ మరియు భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి సహకారంతో వరంగల్ జిల్లా కొత్తవాడలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాళ్లు%-%చేతులు కోల్పోయిన దివ్యాంగుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అత్యంత అభినందనీయమని అన్నారు. సొంత ఊరిలో ఆసుపత్రి నిర్వహిస్తూ, విద్య, ఉపాధి, వైద్యం రంగాల్లో ఆలయ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను మంత్రి ప్రశంసించారు. ఇటీవల వరదల సమయంలో ముంపు ప్రాంతాల్లో నిత్యావసర సరుకుల పంపిణీతో పాటు, గత 12 ఏళ్లుగా ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే కృత్రిమ అవయవాలు కొన్నిసార్లు అధిక బరువుతో ఉండటం వల్ల వినియోగంలో ఇబ్బందులు ఉంటాయని, అయితే ఈ శిబిరం ద్వారా అందిస్తున్న పరికరాలు తక్కువ బరువు, అధిక నాణ్యత కలిగి దివ్యాంగులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. దివ్యాంగులైనప్పటికీ అసాధ్యాలను సుసాధ్యం చేసిన అనేక మంది ప్రపంచవ్యాప్తంగా ఉన్నారని గుర్తుచేశారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, వరంగల్‌లో రెండు రోజుల పాటు శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా సేవలు అందించడం హర్షణీయమని అన్నారు. విధి నిర్వహణలో ఒత్తిడి ఉన్నప్పటికీ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నరహరి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి నరహరి మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి సహకరించిన మంత్రి, జిల్లా యంత్రాంగం, మేయర్, కమిషనర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. గత అనుభవాల నేపథ్యంలో వరంగల్ ప్రాంతంలో కృత్రిమ అవయవాల అవసరం ఎక్కువగా ఉందని గుర్తించి ఇక్కడ శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ శిబిరం ద్వారా సుమారు 150 మందికి కృత్రిమ అవయవాలు అందిస్తున్నామని వెల్లడించారు. పరికరాలు అమర్చిన అనంతరం ఏవైనా సమస్యలు ఎదురైతే ప్రతి బుధవారం అవసరార్థులను హైదరాబాద్‌లోని మహావీర్ సమితికి తీసుకెళ్లి చికిత్స అందించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ, జన్మతహా లేదా ప్రమాదాల్లో అవయవాలు కోల్పోయినప్పుడు కలిగే మానసిక ఒత్తిడిని తగ్గించడంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. ఖరీదైన కృత్రిమ పరికరాలను కొనలేని వారికి ఎన్‌జీఓల ద్వారా అందిస్తున్న ఈ సేవలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, కో%-%ఆపరేటివ్ బ్యాంక్ చైర్మెన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ట్రస్టు సీఈఓ రమేష్ బాబు, సమితి కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వేను త్వరగా పూర్తి చేయాలి





**అవుట్ రీచ్ ఇమ్యునైజేషన్, గ్రామ ఆరోగ్య పోషణ దినం సమన్వయంతో నిర్వహించాలి**

**హనుమకొండ డీఎంహెచ్వో డాక్టర్ ఏ. అప్పయ్య**

**హన్మకొండ, 27 డిసెంబర్ 27 (జై భీమ్ న్యూస్)**

లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, అలాగే అవుట్ రీచ్ ఇమ్యునైజేషన్ సెషన్లు, గ్రామ ఆరోగ్య పోషణ దినం కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని హనుమకొండ జిల్లా డీఎంహెచ్వో డాక్టర్ ఏ. అప్పయ్య అధికారులకు ఆదేశించారు. శనివారం ఆయన వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మల్లెకుదుర్ల ఉపకేంద్ర పరిధిలోని గుండ్ల సాగరంలో నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ సెషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా వేలేరు పీహెచ్సీని సందర్శించి, పరిధిలోని నాలుగు ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో జరుగుతున్న లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వే పురోగతిని సమీక్షించారు. 21,900 జనాభాకు గాను ఇప్పటివరకు సుమారు 11,000 మందికి మాత్రమే సర్వే పూర్తయ్యిందని, పండగ కారణంగా సర్వే కొంత తగ్గినట్లు వైద్యాధికారి వివరించారు. దీనిపై స్పందించిన డీఎంహెచ్వో, 50 శాతం మాత్రమే సర్వే పూర్తవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, జనవరి 3లోపు తప్పనిసరిగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 1,12,000 గృహాలను సందర్శించి 3,32,500 మందిని స్క్రీనింగ్ చేసి లెప్రసీపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం గుండ్ల సాగరంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ అవుట్ రీచ్ సెషన్ను పరిశీలించారు. శనివారం రోజున ఇద్దరు పిల్లలకు టీకాలు ఇవ్వాల్సి ఉండగా, ఇద్దరికీ నిర్ణీతంగా ఐదు డోసులు అందించినట్లు ఏఎన్ఎం వివరించారు. అదే సమయంలో అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు మధ్యాహ్న భోజనం తీసుకుంటుండగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో పనిచేసి, పిల్లలకు సరైన పోషకాహారం అందించడంలో, టీకాలు పూర్తిగా వేయించడంలో, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతల సంరక్షణలో మరింత చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నవీన్, హెల్త్ సూపర్వైజర్ కుమారస్వామి పాల్గొన్నారు. అలాగే, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్ ఎంజీఎం ఆసుపత్రిలోని క్యాన్సర్ డే కేర్ సెంటర్‌ను సందర్శించారు. డెమో వి. అశోక్ రెడ్డి మడికొండ 1, 2 సెంటర్లలో జరుగుతున్న అవుట్ రీచ్ సెషన్లను పరిశీలించి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు వివిధ అంశాలపై మార్గదర్శకాలు అందించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ఆరోగ్య అవగాహన కల్పించారు. హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్. శ్రీనివాస్ వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఎల్‌సీడీఎస్ సర్వేను పరిశీలించారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చలి

**పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు**

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

**హైదరాబాద్,డిసెంబరు27 (జై భీమ్ న్యూస్):**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత రోజురోజుకూ ప ఎరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. దీంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. గత పదేళ్లలో ఎక్కువ రోజులు తీవ్రమైన చలి కమ్ముకున్నది ఈసారి శీతాకాలంలోనే అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దాదాపు నెల రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా తక్కువగా నమోదవుతున్నాయి. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఆరేడు డిగ్రీలకు పడిపోతున్నాయి. హైదరాబాద్‌లోనూ ఈసారి చలి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఇంట్లో వెచ్చగా, బయట చలిగా ఉంటే... ఆ తర్వాత ఇంట్లో చలి వేస్తోంది, బయటికెళితే మాత్రం కాస్త ఉపశమనం అనిపిస్తోంది. శీతల గాలులు, మన ఇళ్ల గోడలే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి. దీనితో ఇళ్ల కాంక్రీటు గోడలు, శ్లాబులు రాత్రంతా చల్లబడి చలి పెరుగుతోంది. ఇళ్ల గోడలు, శ్లాబ్ నుంచి రోజంతా చల్లదనం వెలువడుతోంది. దీనితో ఇంట్లో చలివేస్తోంది. పై అంతస్తు, ఆపైన ఉండే వారికి శీతలగాలుల ప్రభావంతో మరింత ఎక్కువగా చలి ఉంటోంది. మరోవైపు ఆకాశంలో మేఘాలు లేకపోవడంతో, గాలిలో తేమశాతం తక్కువగా ఉంటుండటంతో సూర్యకిరణాలు నేరుగా దూసుకొస్తున్నాయి. సూర్యాస్తమయం వరకు ఈ ప్రభావం ఉంటోంది. తర్వాత మళ్లీ బయట చలిపెరుగుతోంది. ఇళ్లలో వెచ్చగా ఉంటోంది. హెచ్‌సీయూ, పటాన్‌చెరు, గచ్చిబౌలి, రాజేంద్రనగర్ వంటి శివారు ప్రాంతాల్లో 6-8 డిగ్రీల మధ్య కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.తెలంగాణలో జనవరి రెండో వారం నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు 13 డిగ్రీలు, ఆపైన నమోదవుతాయని వాతావరణ వివరాలు, ముందస్తు అంచనాలు అందించే 'స్కైమెట్ ' వెబ్‌సైట్ అంచనా వేసింది. మరో వాతావరణ వెబ్‌సైట్ ఆక్యువెదర్.. జనవరి తొలివారం తర్వాత చలి నుంచి ఉపశమనం ఉంటుందని, నెలాఖరుకల్లా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 18-19 మధ్యకు చేరుతాయని పేర్కొంది. ఈనెల 31వరకు తీవ్రమైన చలి పరిస్థితులు కొనసాగుతాయని.. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరో 3-4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ నిపుణులంతా చెబుతున్నారు. సాధారణంగా 12 డిగ్రీలకుపైన ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు కాంక్రీటు గోడలు, శ్లాబులు ఆ చల్లదనానికి పెద్దగా ప్రభావితం కావు. అంతకన్నా ఎంత తగ్గుతూ పోతే.. అంతగా చల్లబడి, 'ప్రభావం అంతగా పెరుగుతుంది. రాత్రి ఉష్ణోగ్రతలు 8, 9 డిగ్రీలకు తగ్గిపోతే... గోడలు, శ్లాబు నుంచి తర్వాతి రోజంతా చల్లదనం వెలువడుతూనే ఉంటుంది. దానితో బయటికంటే ఇంట్లో చలి ఎక్కువగా ఉంటుంది. ఈ ఏడాది వానలు ఎక్కువగా కురవడం, ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి. గత పదేళ్లలో అతి తక్కువ కనిష్ఠ ఉష్ణోగ్రతలు, ఎక్కువ రోజులు కొనసాగడం ఈసారే చూస్తున్నాం. మరో 10 రోజుల వరకు చలి తీవ్రత కొనసాగే అవకాశం ఉంది. సంక్రాంతి తర్వాత రాత్రిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతల మధ్య వ్యత్యాసం 15 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటోంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పంచాయితీ ఎన్నికల్లో పోరాటం అద్భుతం

**3,400 తండాలను పంచాయితీలు చేసిన కెసిఆర్**
**గిరిజనుల రిజర్వేషన్‌లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంపు**
**కెసిఆర్ హయాంలోనే అభివృద్ధికి చిరునామా**
**రేవంత్ రెడ్డి గాలికి సిఎం అయ్యాడు**
**మహబూబాబాద్ సభలో కెటిఆర్ విసుర్లు**

**మహబూబాబాద్,డిసెంబరు27 (జై భీమ్ న్యూస్):**

పంచాయతీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా కొట్లాడిండ్రని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. పెద్ద నేతలమని చెప్పుకునే కడియం శ్రీహరి లాంటివాళ్లు పార్టీ మారినా.. కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం శ్రమించారని అన్నారు. మహబూబాబాద్‌లో జరిగిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో మహబూబాబాద్‌లో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. 'బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణకు, మహబూబాబాద్‌కు ఎంత మేలు జరిగిందో ఒక్కసారి ఆలోచించండి. ఒకటిగాదు, రెండుగాదు ఏకంగా 3,400 తండాలను గ్రామపంచాయితీలు చేసిన నాయకుడు ఎవరు..? కేసీఆర్. గిరిజనుల రిజర్వేషన్‌లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచింది ఎవరు..? కేసీఆర్. తండాలను గ్రామపంచాయితీలు చేయడం మాత్రమే గాదు, ఇయ్యాల ప్రతి తండాలో ఒక నీళ్ల ట్యాంకర్ ఉన్నది, ఒక ట్రాక్టర్ ఉన్నది, ఒక డంపింగ్ యార్డు ఉన్నది, ఒక వైకుంఠదామం ఉన్నది, ఒక నర్సరీ ఉన్నది, ప్రతి ఇంటి ముంగిట ఒక నల్లా ఉన్నది. ఇవన్నీ చేసింది ఎవరు..? కేసీఆర్' అని కేటీఆర్ చెప్పారు. 'ఒకప్పుడు ఏ ప్లలెకుపోయినా నీళ్ల కోసం తిప్పలు ఉండె. తాగునీళ్ల కోసం మహిళలు కిలోమీటర్ల దూరం పోవాల్సి వస్తుండే. మాకు నీళ్లు కావాలె అని నేతలకు బిందెలు అడ్డం బెట్టి గడబిడ జేస్తుంటే. ఇయ్యాళ్ల ఆ పరిస్థితి ఉందా తెలంగాణలో. లేదు. దేశంలోనే బ్రహ్మాండమైన గ్రామ పంచాయతీలు ఎక్కడ ఉన్నయంటే తెలంగాణలోనే. మరి వాటిని తయారు చేసింది ఎవరంటే కేసీఆరే. బీఆర్ఎస్ హయాంలో దయన్న (ఎర్రబెల్లి దయాకర్) పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా, నేను మున్సిపల్ శాఖ మంత్రిగా పని చేసినం. మా ఇద్దరి మధ్య పోటీ ఉంటుండె. దయన్న ఎప్పుడూ 'హే.. మీ శాఖ కంటే మా శాఖకే ఎక్కువ జాతీయ అవార్డులు వచ్చినయ్' అంటుండే. అది వాస్తవమే. దేశ జానాభాలో కేవలం 3 శాతం మాత్రమే ఉన్న తెలంగాణకు జాతీయ అవార్డులు ఎక్కువగా వస్తుండె' అని ఆయన గుర్తుచేశారు. 'దేశంలో ఎక్కడా లేని విధంగా పల్లెలను తీర్చిదిద్దుకున్నం. నాడు నాయకులు ఇంత అభివృద్ధి చేయడానికి బలం ఇచ్చింది పార్టీ కార్యకర్తలే. పెద్దోళ్లమని చెప్పుకునే నాయకులు పార్టీలు మారినా, కార్యకర్తలు పార్టీలు మారలే. ఈ జిల్లాలో కడియం శ్రీహరి లాంటోళ్లు పార్టీ మారినా కార్యకర్తలు పార్టీ కోసం పని చేసిండ్రు. ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా అద్భుతంగా కొట్లాడిండ్రు. లగచర్ల గురించి మహబూబాబాద్‌లో 30 వేల మందితో బీఆర్ఎస్ మీటింగ్ పెడితే.. ఆ దెబ్బకు దిగొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే లగచర్ల నోటిఫికేషన్ రద్దుచేసి, జైల్లో పెట్టిన గిరిజన బిడ్డలను విడిచిపెట్టింది. ఇయ్యాల కూడా నాకు మహబూబాబాద్‌కు వస్తుంటే గుండెలనిండా సంతోషం అనిపించింది' అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శల వర్షం కురిపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు, సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాయమాటలను గుర్తుచేశారు. మాయ మాటలతో గ్దదెనెక్కి ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి చెప్పిన అబద్దాలను ఒక్కొక్కటిగా గుర్తుచేస్తూ దుమ్మెత్తిపోశారు. కేటీఆర్ మాట్లాడుతూ.. 'ఆడపిల్లల పెళ్లిళ్లకు కేసీఆర్ ఒక లక్ష రూపాయలు మాత్రమే ఇస్తున్నడు.. నేను లక్ష రూపాయలతోపాటు తులం బంగారం కూడా ఇస్త అని రేవంత్‌రెడ్డి అన్నడు. కేసీఆర్ వృద్ధులకు రూ.2 వేల పింఛనే ఇస్తున్నడు.. నేను రూ.4 వేల పింఛన్ ఇస్త అన్నడు. కేసీఆర్ ఇంట్లో ఒక్కరికే పింఛన్ ఇస్తున్నడు.. నేను గెలిస్తే ఇంట్లో ఇద్దరు ముసలోళ్లుంటే ఇద్దరికీ పింఛన్ ఇస్త అన్నడు. ఈ మాటలు చెప్పుకుంట సోనియాగాంధీ మీద, ప్రియాంకాగాంధీ మీద, రాహుల్‌గాంధీ మీద ఒట్లు పెట్టిండు. మరి రెండేళ్లలో ఏం చేసిండు రేవంత్‌రెడ్డి..?' అని ప్రశ్నించారు. 'ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిచ్చి అత్తెసరు మార్కులతోటి కాంగ్రెసోళ్లు గ్దదెనెక్కిండ్రు. వంద రోజుల్లో ఏమేమో చేస్తమన్నరు. గ్యారంటీ కార్డులన్నరు. మరి ఈ రెండేళ్లలో ఏం పీకిండ్రని నేను అడుగుతున్నా. ఏం చేసింది కాంగ్రెస్ పార్టీ..? ఏమన్న అంటే ఫ్రీ బస్సు ఇచ్చినం అంటున్నరు. ఎవరికిచ్చిండ్రు ఫ్రీ బస్సు..? మహిళలకు ఫ్రీ బస్సట.. కానీ మొగోళ్లకు డబుల్ టికెటట. సదువునే పిల్లల బస్‌పాస్ చార్జీలు చాలానే పెంచిండ్రు. ఇట్ల అబద్దాలు చెప్పి, అధికారంలోకి వచ్చి, మంచిగున్న రాష్ట్రాన్ని ఆగమాగం చేసిండ్రు. ప్రజలు కూడా వాళ్ల మాటలు నమ్మిండ్రు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రూ.4 వేల పింఛన్ వస్తదనుకున్నరు. ధనిక రాష్ట్రమేగదా ఇస్తదని పొరబడ్డరు. మరి ఇప్పుడు ఆ ధనమంతా ఎక్కడికి పోయింది..? ఎక్కడి పోతుందంటే ఢిల్లీకి పోతున్నది' అని కేటీఆర్ ఆరోపించారు.

# జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

**కాంగ్రెస్ ఏడో గ్యారెంటీ ఇదేనా**
**ప్రభుత్వం తీరుపై మండిపడ్డ కెటిఆర్**

**హైదరాబాద్,డిసెంబరు27 (జై భీమ్ న్యూస్):**

ప్రజల గొంతుక అయిన జర్నలిస్టులను అరెస్టు చేయడం, నిర్బంధించడం కాంగ్రెస్ నిరంకుశత్వానికి నిదర్శనమని.. ప్రజాస్వామిక పరిరక్షణ అంటూ కాంగ్రెస్ ఇచ్చిన ఏడవ గ్యారంటీ ఇదేనా .? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జర్నలిస్టుల సమస్యలపై శాంతియుతంగా వినతి పత్రాలు ఇచ్చేందుకు వెళ్లిన జర్నిలిస్ట్ నేతలను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు. ఇది కేవలం నేతల అరెస్టు మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే జర్నలిస్టుల గొంతును పోలీసు బలగాలతో నొక్కేసే కుట్ర అని ఆయన విమర్శించారు. కొత్త జీవో సాకుతో జర్నలిస్టుల అక్రిడిటేషన్లలో కోత విధించడం ద్వారా ప్రభుత్వం వారి ప్రాథమిక హక్కులను కాలరాస్తోందని, ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం నిరంకుశత్వానికి నిదర్శనమని కేటీఆర్ మండిపడ్డారు. ప్రజలను మభ్య పెట్టేందుకు వచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ప్రజాస్వామిక పరిరక్షణ పేరుతో ఇచ్చిన ఏడవ గ్యారెంటీ అంటే జర్నలిస్టులను అరెస్టు చేయడమేనన్నారు. క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేయాల్సింది పోయి, ఉన్న వాటిని తొలగించడం ద్వారా ప్రభుత్వం వారి ఉపాధిని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్ట్ ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వం విడుదల చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని అన్నారు. మారుతి సాగర్, రమేశ్ హజారి, యోగానంద్, విష్ణువర్ధన్ రెడ్డి, రమణ కుమార్, కడకంచి వెంకట్ వంటి కీలక నేతలను అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను, నిర్బంధాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ, అక్రిడిటేషన్ల పునరుద్ధరణ కోసం సాగే పోరాటంలో బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# పేద పిల్లలకు అండగా ఎన్టీఆర్ ట్రస్ట్

**అనాథలు, పేదలకు విద్యాదానం చేస్తున్న సంస్థ**
**గండిపేట ఒకప్పుడు రాజకీయ నేతల శిక్షణ కేంద్రం**
**ఎన్టీఆర్ట్ ట్రస్ట్ ఎడ్యేకుషన్ వార్షికోత్సవంలో చంద్రబాబు**

**హైదరాబాద్,డిసెంబరు27 (జై భీమ్ న్యూస్):**





పేద పిల్లలకు అండగా ఉండాలనే ఎన్టీఆర్ ట్రస్ట్ స్థాపించామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ వార్షికోత్సవంలో సీఎం మాట్లాడారు. గండిపేటకు వస్తే నాకు చాలా ఆనందంగా ఉంటుంది. ఒకప్పుడు పార్టీ ప్రధాన కార్యాలయం ఇక్కడ ఉండేది. ఒకప్పుడు రాజకీయ నేతలకు శిక్షణ ఇచ్చే కేంద్రం ఇది. ఇప్పుడు అదే స్థలంలో పిల్లలకు చదువు నేర్పుతున్నారు. రకరకాల కారణాల వల్ల చాలామంది పిల్లలు అనాథలుగా మారేవారు. ఆ పిల్లలకు పెద్ద దిక్కుగా ఉండాలనే ఈ విద్యాసంస్థలకు శ్రీకారం చుట్టాం. ఆ నాడు నాటిన చిన్న మొక్క. ఇవాళ పెద్ద వృక్షంగా తయారైంది. ఈ విద్యాసంస్థను సమర్థంగా నిర్వహిస్తున్న ఘనత భువనేశ్వరిదే. గ్రూప్-1 పోస్టులకు ఇక్కడి నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఐఐటీలు, ఎన్ఐటీల్లో 29 మంది సీట్లు సంపాదించారు. ఇప్పుడు పలు చోట్ల 1,641 మంది పిల్లలు చదువుతున్నారు. చిన్న పాఠశాల నుంచి ఇంటర్, డిగ్రీ కాలేజీ వరకుఈ సంస్థ ఎదిగింది. నా చొరవ వల్లే ఉన్నతవిద్యకు కేరాఫ్ అడ్రస్‌గా హైదరాబాద్ మారింది. ఎవరైనా వ్యవసాయం, వ్యాపారం ద్వారా సంపాదించాలనే హెరిటేజ్ పెట్టాం. మొదట్లో హెరిటేజ్ బాధ్యతలు తీసుకునేందుకు భువనేశ్వరి ఒప్పుకోలేదు. తర్వాత హెరిటేజ్‌ను సమర్థంగా నిర్వహించే స్థాయికి ఆమె చేరారు. ఆరోజు హైటెక్‌సిటీ కట్టి ఐటీని ప్రోత్సహించాను. ఈరోజు మళ్లీ డేటా సెంటర్, ఏఐ, క్వాంటమ్ వ్యాలీ, క్వాంటమ్ కంప్యూటర్స్, గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్, డ్రోన్ టెక్నాలజీ, స్పేస్ టెక్నాలజీకి చిరునామాగా ఏపీని తయారు చేయాలని నెక్స్ట్ జెనరేషన్‌కు వెళ్లాం. టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నాం' చంద్రబాబు అన్నారు.

# పంచాయితీ ఎన్నికలు క్వార్టర్ మాత్రమే

**సెమీ ఫైనల్ ఫైనల్ ఎన్నికలు ముందున్నయ్**
**పంచాయితీలకు మీ అబ్బ సొమ్ము ఇవ్వడం లేదు**
**రెండేళ్లలో గ్రామాలను పడావు పెట్టిన ఘనత రేవంత్‌ది**
**మళ్లీ కెసిఆర్ సిఎం కావాలన్నదే జనం మాట**
**ఒక్క భాషలో తిడితే..మూడు భాషల్లో తిడుతా**
**మహబూబాబాద్ సర్పంచ్‌ల సభలో కెటిఆర్ ఎదురుదాడి**

**మహబూబాబాద్,డిసెంబరు27 (జై భీమ్ న్యూస్):**



రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమేనని, సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు ముమ్ముందు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా కూడా అద్భుత ఫలితాలు సాధించాలని సూచించారు. మహబూబాబాద్‌లో సర్పంచ్‌లో సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలె, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలె' అన్నది మనందరి కోరిక, ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక అని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలే సెమీఫైనల్. ఆ తర్వాత 2028 అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్ అన్నారు. ఈ అన్ని దశల్లో అద్భుత ఫలితాలు సాధిస్తూ ఫైనల్‌లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు.. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నదే మనందరి కోరిక. ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక. ఎందుకంటే పాడై పోయిన వ్యవసాయాన్ని బాగుచేసింది కేసీఆర్. రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్' అని గుర్తుచేశారు. 'ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది కేసీఆర్. వ్యవసాయం కోసం 24 గంటల కరెంటు ఇచ్చింది కేసీఆర్. వెనుకబడ్డ మహబూబాబాద్‌ను జిల్లా కేంద్రం చేసింది కేసీఆర్. మహబూబాబాద్‌లో ఒక మెడికల్ కాలేజీని, ఒక నర్సింగ్ కాలేజీని, ఒక సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌ను పెట్టింది కేసీఆర్. అందుకే మల్లొక్కసారి కేసీఆర్ అధికారంలోకి రావాలె అంటున్న' అని కేటీఆర్ చెప్పారు.గ్రామ పంచాయతీలకు ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులు ఎవని అత్త సొమ్ము కాదని కేటీఆర్ అన్నారు. మీ పంచాయతీకి నిధులు ఇవ్వం అని బెదిరిస్తారని, ఆ నిధులు ఎవని అబ్బ సొత్తో, అత్త సొమ్మో కాదని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్‌లో మనం ఎన్ని పంచాయతీలు గెలిచినం అన్నది లెక్కగాదు. మనం నూట ముప్పయో.. నూటా నలభయో గెలిచినం. వాళ్లు తొండిచేసి మనం గెలిచిన మరో పదో, ఇరవయో పంచాయతీలను లాక్కున్నరు. అయినా మనం బాధపడేది లేదు. భయపడేది లేదు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచి వచ్చిన సర్పంచ్ సోదరులారా.. ఇప్పుడు మీ మీద ఒత్తిడి ఉంటది. మీ ఎమ్మెల్యే మీకు నిధులు ఇయ్యనంటడు. మీకు ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యనంటడు. మిమ్మల్ని ఇబ్బంది పెడుతడు. కానీ నేను ఒక్కటే చెబుతున్నా.. మీమీ గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి అబ్బ సొత్తో, ఎవరి అత్త సొమ్మో కాదు. అది ప్రభుత్వ సొమ్ము' అని చెప్పారు. గ్రామంలో మీదే పవర్. పంచాయతీకి వచ్చే నిధులను ఏ ఎమ్మెల్యే, ఏ ఎంపీ అడ్డుకోలేడు. అడ్డుకునే ప్రయత్నం చేసినా అది చెల్లదని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక రెండేళ్లలో పల్లెలు మాసిపోయినయ్. ట్యాంకర్లల్ల నీళ్లు పోసేటోడు లేడు. ట్రాక్టర్లలో డీజిల్ పోసెటోడు లేడు. కరెంటు బుగ్గపోతే పెట్టించేటోడు లేడు. పారిశుద్ధ్యం కూడా సక్కగ లేదు. అందుకే నేను బీఆర్ఎస్ తరపున గెలిచిన సర్పంచ్‌లను కోరుతున్నా. మీ పని తీరు ఈ ముఖ్యమంత్రికి, మంత్రులకు సిగ్గొచ్చే విధంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ నేతలు గెలిచిన 4 వేల ఊళ్లు కళకళలాడు తున్నయ్.. మిగతా ఊళ్లు వెలవెలబోతున్నయ్' అనే చెప్పుకునే విధంగా మీరు పనులు చేయాలని, మిమ్మల్ని చూసి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు రావాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇచ్చే బాపతు కాదని, అవసరమైతే మీ మెడల పుస్తెల తాడు ఎత్తుకపోయే రకమని కేటీఆర్ విమర్శించారు. అడ్డిమార్ గుడ్డిదెబ్బల సీఎం అయిన రేవంత్‌రెడ్డి సంతోషంగా ఉండక.. పొద్దున లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు, ఏడ్సుడు తప్ప ఇంకో పని చేస్తలేదని ఎద్దేవా చేశారు. కొన్ని రోజులు ఫోన్ ట్యాపింగ్ అంటడు. కొన్ని రోజులు ఫార్ములా-ఇ అంటడు. ఎనకటికి ఎవడో ముఖం బాగలేక అద్దం పగులగొట్టుకున్నడట. రేవంత్‌రెడ్డి తీరు గూడా గట్లనే ఉన్నది. తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది.. 'కట్టిన ఇళ్లు, పెట్టిన పొయ్యి' లెక్క చేతుల పెడితే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు' అని కేటీఆర్ మండిపడ్డారు. 'ఆడబిడ్డలకు ఇస్తనన్న నెలకు రూ.2,500 సంగతి ఏమైందంటే.. నీ గుడ్లు పీకి గోటీలు ఆడుత అంటడు. రైతులకు ఇస్తనన్న రూ.15 వేల రైతుబంధు ఏమైందంటే.. నీ పేగులు తీసి మెడల ఏసుకుంట అంటడు. ఇసుంటి మాటలే తప్ప, పని చేసుడు చేతగాదు. అత్తకు రూ.4 వేలు అంటివి, కోడలికి రూ.2 వేలు అంటివి. నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అంటివి. తులం బంగారం అంటివి. నీ బొంద అంటివి. ఏడబాయె ఇయ్యన్నీ' అని దుమ్మెత్తి పోశారు.పాలిచ్చే బర్రెను అమ్మి, తన్నే దున్నపోతును తెచ్చుకున్నం' అని బాధపడుతున్నరు. ఇప్పటికైనా గుర్తుపెట్టుకోండి. కేసీఆర్ ఎవరికి బీఫామ్ ఇస్తే వాళ్లనే గెలిపించండి. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ బీఫామ్ ఇచ్చిన నేతలనే గెలిపించాలె. ఎందుకంటే మీరంతా ఒక్కటే గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. ఇకపోతే ఇటీవల కేసీఆర్ ప్రెస్‌మీట్ పెట్టంగనే రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడటంపై మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి నువ్వు ఒక్క భాషల తిడితే.. నేను మూడు భాషలల్ల తిడుత అని హెచ్చరించారు. ÷ళిసీఆర్ ప్రెస్ మీట్‌ల కనబడంగనే కొంతమందికి అజీర్తి అయితున్నది. ఇష్టమొచ్చినట్లు మొరుగుతున్నరు. రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిని, రెండు సార్లు ముఖ్యమంత్రి అయిన నాయకుడిని పట్టుకుని ఎట్లబడితె అట్ల అంటున్నరు. ఓసారి కాలు విరిగింది అని సంతోషపడ్డరు. ఓసారేమో ఆయన సచ్చిపోవాలె అని శాపనార్థాలు పెట్టిండ్రు. ఇది మంచి పద్ధతేనా..? మాకు రావా మాటలు..? మాకు రావా బూతులు..?' అని కేటీఆర్ మండిపడ్డారు. 'రేవంత్‌రెడ్డీ.. నీకు నేను ఒక్కటే చెబుతున్నా. నీకు ఒక్క భాష మాత్రమే వచ్చు. నాకు మూడు భాషలు వచ్చు. నువ్వు తిట్టాలనుకుంటే ఒక్కటే భాషల తిడుతవ్. నేను తలుచుకుంటే నిన్ను మూడు భాషలల్ల తిడుత ఏమనుకుంటున్నవో అని హెచ్చరించారు.. ఇక్కడున్న మా అక్కలను, అన్నలను అడిగి గోర్మాటి భాషల కూడా తిడుత. లంబాడ సోదరుల భాష నేర్చుకుని అండ్ల గూడా తిడుత అన్నారు.



## అన్‌లైన్ గేమ్స్ బారిన మరో యువకుడు బలి

**మేడ్చల్,డిసెంబరు27 (జై భీమ్ న్యూస్):**

జిల్లాలోని సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటుపడ్డ రవీందర్ (24) అనే యువకుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసైన రవీందర్ అందులో పెట్టుబడి పెట్టి మోసపోయాడు. దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. తన మరణానికి ఎవరూ బాధ్యులు కారంటూ వీడియో రికార్డ్ చేశాడు. ఆపై రవీంద్ తన గదిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా.. గత కొద్దిరోజులుగా రవీందర్ ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ ఆర్థికంగా నష్టపోయాడు. నష్టాలు పూరించేందుకు స్నేహితులు, తెలిసిన వారి వద్ద నుంచి భారీగా నగదును అప్పుగా తీసుకుని మరోసారి ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లో పెట్టుబడులు పెట్టాడు. అయితే ఎంత పెట్టుబడి పెట్టినా అతడికి లాభాలు రాకపోగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాడు. ఈ క్రమంలోనే సూసైడ్‌కు పాల్పడినట్లు తెలుస్తోంది. ఆత్మహత్యకు ముందు రవీందర్ ఓ సెల్ఫీ వీడియోను విడుదల చేశాడు. ఆన్‌లైన్ గేమ్స్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయానని వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నానని, తనలా ఇంకెవరూ మోసపోవద్దంటూ స్నేహితులను కోరాడు.

# నిజామాబాద్‌లో రెచ్చిపోయిన దోపిడీ దొంగలు

**ఎటిఎంలను కట్ చేసి భారీగా నగదు దోపిడీ..**
**రంగంలోకి దిగిన పోలీసులు..దర్యాప్తు ముమ్మరం**

**నిజామాబాద్,డిసెంబర్27(జై భీమ్ న్యూస్) :**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దోపిడి దొంగలు రెచ్చిపోయారు. ముఖాలకు మాస్కులు ధరించి, చేతులకు గ్లౌజులు పెట్టుకొని ఏటీఎంలు లూటీ చేశారు.శనివారం తెల్లవారు జామున కారులో వచ్చిన దుండగులు.. గ్యాస్ కట్టర్ల సహాయంతో ఏటీఎంలను కట్ చేసి అందులోని నగదు దోచుకుపోయారు. నగరంలోని ఆర్యనగర్, సాయినగర్ ఏటీఎంలలో భారీ చోరీ జరిగింది . ఏటీఎంలను గ్యాస్ కట్టర్‌తో తెరిచి దుండగులు నగదు లూటీ చేశారు. సాయినగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంలో సుమారు రూ.9 లక్షలు చోరీ చేశారు. ఆర్యనగర్‌లోని డీసీబీ ఏటీఎంలో దాదాపు రూ.30 లక్షలు ఎత్తుకెళ్లారు. గ్యాస్ కట్టర్ వాడినప్పుడు మరికొంత నగదు మంటల్లో కాలిపోయింది. ఐదుగురు సభ్యుల ముఠా దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సీసీ ఫుటేజీల ఆధారంగా కేసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ రాజేశ్ చంద్ర పరిశీలించారు. నిజామాబాద్ టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్రా బ్రాంచ్‌కు సంబంధించిన డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏటీఎంలోకి ప్రవేశించిన దుండగులు గ్యాస్ కట్టర్ సహాయంతో మెషిన్ ను కట్ చేసి సుమారు రూ. 25 లక్షలు దోచుకున్నారు. అలాగే నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద గల ఎస్‌బీఐ ఏటీఎంలోనూ చోరీకి పాల్పడ్డారు. ముందుగా ఏటీఎం సెంటర్‌లో ఉన్న సీసీ కెమెరాలపై స్ప్రే చేసి రికార్డు కాకుండా జాగ్రత్త పడ్డ దుండగులు.. దాదాపు 10 లక్షల వరకు దోచుకుపోయినట్లు తెలిసింది. ఈ రెండు ఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ, ఇంచార్జి సీపీ ఎం.రాజేశ్ చంద్ర పరిశీలించారు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన అనంతరం.. రెండు బ్యాంకుల మేనేజర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దోపిడీ జరిగిన ఏటీఎం లోపలి, పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజీని సేకరించి, విశ్లేషించాలని ఇంచార్జి సీపీ ఆదేశించారు. అలాగే క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీసు బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు. ఏటీఎంల దోపిడీతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం నిఘా కట్టుదిట్టం చేశారు. జిల్లాలోకి వచ్చే, పోయే పాయింట్లలో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు.

# మళ్లీ యూరియా కష్టాలు మొదలు

**చల్లటి చలిలో క్యూలు కడుతున్న రైతులు**

**వరంగల్,డిసెంబర్27(జై భీమ్ న్యూస్) :**

ఎరువుల కష్టాలు తీరడం లేదు. యాప్ వచ్చినా యూరియా కష్టాలు షరామామూలు అన్నట్లుగా సాగుతున్నయి. చల్లని చలిలో రైతులు క్యూలో చెప్పులు, కర్రలు పెట్టి పడిగాపులు పడుతున్నారు. పలు గ్రామాల్లో రైతులు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. యూరియా ఇప్పించండని వేడుకుంటున్నారు. వానకాలంలో యూరియా కోసం గంటల తరబడి క్యూలోనే ఉన్న అన్నదాతలకు 'ఫర్టిలైజర్ బుకింగ్ యాప్'తో చిక్కుల్లోకి నెట్టింది. రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాల్సింది పోయి, ఎరువుల కష్టాలను మరింత ఎక్కువ చేసేలా రూపొందించిన యాప్ అందుబాటులోకి తెచ్చింది.ఈ యాప్‌ను ప్రారంభించిన తొలిరోజునే పనిచేయకపోవడం గమనార్హం. దీంతో రైతులకు యాసంగిలో కష్టాలు తప్పేలా లేవనే వాదనలు వినిపిస్తున్నాయి. అసలే అంతంత మాత్రం చదువులతో సేద్యం చేసుకుంటున్న రైతన్నకు మొబైల్ యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకోవాలంటే కత్తి మీద సాములాంటిదేనని పేర్కొంటున్నారు. గతంలో ఇచ్చినట్లే ఎరువులను పాత పద్ధతిలోనే ఇవ్వాలని రైతులు కోరుతుతన్నారు. ఫోన్ల గురించి మాకు తెలియదు. మేము ఇప్పటికీ చిన్న ఫోన్లనే వాడుతున్నం. ఎప్పుడు, ఎలా బుక్ చేసుకోవాలో మాకు తెలియదు. వానకాలంలో ఇచ్చినట్లు గోదాంలో పైసలు కట్టి తీసుకపోయినట్లు ఇస్తే బాగుంటుందని సూచిస్తున్నారు.సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ చాలా మంది రైతుల వద్ద ఆండ్రాయిడ్ ఫోన్లు లేవు. ఇప్పటికీ కీ ప్యాడ్ ఫోన్లనే ఉపయోగిస్తున్నారు. ఒకవేళ ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్నా యాప్‌లో ఎరువులు బుక్ చేయడం , ఓటీపీలు చెప్పడంపై ఏ మాత్రం అవగాహన లేదు. ఈసారి యాసంగికి కూడా కష్టాలు తప్పేలా లేవని రైతులు ఆందోళన చెందుతున్నారు. చాలా మంది రైతులకు ఎరువుల షాపుల పేర్లు కూడా తెలియని పరిస్థితి. యాప్‌లో ఎరువులను బుక్ చేసుకుంటే ఊరు, దుకాణం పేరు నమోదై ఉంటుంది. ఏ షాపు పేరు బుక్ చేస్తే అదే దుకాణానికి వెళ్లి ఐటీ నంబర్ చెబితేనే ఎరువులు ఇస్తారు. లేకపోతే ఎరువులు తీసుకోవడం కుదరదు. అది 15 రోజులు దాటితే ఎరువుల బుకింగ్ క్యాన్సిల్ అవుతుంది. ఇలాంటి సమస్యలను రైతులు ఎలా అధిగమిస్తారని, లేక పాత పద్ధతిని ఎంచుకుంటారా అనేది వేచిచూడాలిమరి. పంటల వివరాలు నమోదు చేసుకొని రైతులకు సాగుపై అవగాహన కల్పించాల్సిన వ్యవసాయ శాఖకు ప్రభుత్వం కొత్త టాస్క్ అప్పజెప్పింది. యాప్‌లపై అవగాహన లేని రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ విస్తీర్ణాధికారులదే. డీలర్ షాపుల వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి యాప్‌లపై అవగాహన కల్పించాలని చెప్పడంతో అధికారులు నానా ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ఇప్పటికే ఏఈవోలకు జిల్లా అధికారులు అవగాహన కల్పించే పనిలో పడ్డారు. మారుమూల గ్రామాల్లో రైతులకు అసలు సమాచారం చేరుతుందా, ఆ గ్రామాలకు ఏఈవోలు వెళ్తారా అనేది పెద్ద ప్రశ్న. కామారెడ్డి జిల్లాలో 4 లక్షల 4 వేల 525 ఎకరాలు రైతులు సాగుచేస్తున్నట్లు వ్యవసాయ శాఖ వద్ద లెక్కలు ఉన్నాయి. దీంతోపాటు 40 వేల మంది కౌలు రైతులు కూడా సాగుచేస్తున్నట్లు అంచనా వేశారు. యాసంగి పంటలకు సకాలంలో రైతులకు ఎరువులు అందుతాయో లేదా చూడాల్సిందే మరి.

# సిఐటియు సభల కోసం విశాకకు ప్రకాశ్ రాజ్ రాక

**విశాఖపట్టణం,డిసెంబర్27(జై భీమ్ న్యూస్):**



సిఐటియు 18వ అఖిల భారత మహాసభ సందర్భంగా శనివారం నుంచి విశాఖపట్నంలో నిర్వహించే 'శ్రామిక ఉత్సవ్'లో పాల్గొనేందుకు ప్రముఖ సినీ నటుడు ప్రకాష్ రాజ్ శనివారం ఉదయం విశాఖపట్నం చేరుకున్నారు. విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు సిఐటియు నేతలు, నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా అధ్యక్షులు ఎం. జగ్గునాయుడు, శ్రామిక ఉత్సవ్ ఉపాధ్యక్షులు కందారపు మురళి, ఐద్వా జనరల్ సెక్రెటరీ కె.రమాదేవి తదితరులు ఉన్నారు. ఈ మహాసభల సందర్భంగా జరిగే సాంస్కృతిక , సామాజిక చైతన్య కార్యక్రమాల్లో ప్రకాష్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు. దేశవ్యాప్త కార్మిక ప్రతినిధులు హాజరవుతున్న ఈ ఉత్సవాల్లో ఆయన రాక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# మహిళల వస్త్రధారణపై మాట్లాడరాదు

**వారి స్వేచ్ఛను భంగం కలిగించరాదు**
**శివాజీ వ్యాఖ్యలపై నటుడు నాగబాబు**

**హైదరాబాద్,డిసెంబర్27(జై భీమ్ న్యూస్):**

మహిళల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై మెగా బ్రదర్ నాగబాబు తీవ్రంగా స్పందించారు. ఈ అంశంపై నాగబాబు మాట్లాడుతూ సమాజంలో ఇంకా బలంగా కొనసాగుతున్న పురుషాధిక్య ఆలోచనలను తీవ్రంగా ఖండించారు. మహిళలు ఏ దుస్తులు ధరించాలనే విషయంపై ఎవరికీ సూచనలు చేసే హక్కు లేదని స్పష్టం చేస్తూ, ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సుదీర్ఘ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తాను రాజకీయ నాయకుడిగా గానీ, సినిమా ఇండస్ట్రీకి చెందిన నటుడిగా గానీ కాకుండా, ఒక సామాన్య పౌరుడిగా ఈ అంశంపై మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. ఇటీవల మహిళల దుస్తులపై కొందరు చేస్తున్న వ్యాఖ్యలు సమాజంలో ప్రమాదకరమైన ఆలోచనలకు దారి తీస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా శివాజీ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఇవి మోరల్ పోలీసింగ్‌కు దారితీసే మాటలని, ఇలాంటి ఆలోచనలు సమాజానికి హానికరమని అన్నారు. 'ఆడపిల్ల ఎలా ఉండాలి, ఏ దుస్తులు వేసుకోవాలి, ఎలా మాట్లాడాలి అన్నదానిపై ప్రతి ఒక్కరూ తీర్పులు చెప్పడం మానాలి. ఇది రాజ్యాంగానికి విరుద్ధం. మహిళల స్వేచ్ఛను కట్టడి చేసే హక్కు ఎవరికీ లేదు' అని నాగబాబు వ్యాఖ్యానించారు. మహిళలు ఏ దుస్తులు ధరించాలో చెప్పే అధికారం పురుషులకు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారిని సమర్థించే మహిళలను చూసి తనకు బాధ కలుగుతుందని కూడా చెప్పారు. సమాజం ఏమనుకుంటుందో, భర్త ఏమనుకుంటాడో అన్న భయంతో కొందరు మహిళలు కూడా ఈ మోరల్ పోలీసింగ్‌కు మద్దతు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాషన్ కాలానుగుణంగా మారుతుందన్న నాగబాబు.. మహిళల దుస్తులను బట్టి వారి క్యారెక్టర్‌ను అంచనా వేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఒకప్పుడు తానూ ఇలాంటి ఆలోచనలతోనే మాట్లాడిన సందర్భాలు ఉన్నాయని, కానీ ప్రపంచాన్ని అర్థం చేసుకున్న తర్వాత తన ఆలోచనలను మార్చుకున్నానని చెప్పారు. 'నాకేం హక్కు ఉంది మహిళల గురించి తీర్పులు చెప్పడానికి ?' అని తాను తనను తానే ప్రశ్నించుకున్నానని తెలిపారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు వారి దుస్తుల వల్ల కాదని, అది పూర్తిగా పురుషుల క్రూరత్వం, పశుబుద్ధి వల్లేనని నాగబాబు ఘాటుగా వ్యాఖ్యానించారు. కొంతమంది పురుషులు మహిళలను విలాస వస్తువుల్లా చూస్తున్నారని, అలాంటి ఆలోచనలు ఉన్నవారికి మహిళ ఏ దుస్తులు వేసుకున్నా తేడా ఉండదని అన్నారు. సమస్య మహిళల దుస్తుల్లో కాదని, మగవారి ఆలోచనల్లో ఉందని స్పష్టం చేశారు. ప్రతి సమాజం ఇంకా మహిళలను పూర్తిగా రక్షించే స్థాయికి చేరలేదని నాగబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మహిళలు తమ భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలని సూచించారు. అయితే దీన్ని మహిళలపై భారం వేయడంగా చూడకూడదని, ప్రభుత్వాలు సరైన రక్షణ కల్పించడంలో విఫలమవుతున్నాయనే నిజాన్ని గుర్తించాలన్నారు.మనం ప్రస్తుతం ఏఐ జనరేషన్‌లో ఉన్నామని, అయినా మహిళలపై పాతకాలపు ఆలోచనలతో మాట్లాడే పురుషుల మనస్తత్వాన్ని ఇకనైనా ఖండించాలని నాగబాబు పిలుపునిచ్చారు. 'ఆడవారిని అవమానించిన ఏ మగవాడు చరిత్రలో బాగుపడిన దాఖలాలు లేవు. ద్రౌపదిని అవమానించిన కౌరవుల గతి మనందరికీ తెలుసు'అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వీడియోలో హైలైట్‌గా నిలిచాయి. ఈ విషయాలపై మాట్లాడితే విమర్శలు వస్తాయని తెలిసినా, మౌనంగా ఉండటం తప్పేనని నాగబాబు చెప్పారు. మహిళల స్వేచ్ఛను హరించే మాటలు మాట్లాడటం నేరమని, అలాంటి ఆలోచనలను సమర్థించడం కూడా అంతే ప్రమాదకరమని హెచ్చరించారు. మహిళలు ఇకనైనా ప్రశ్నించాలని, మోరల్ పోలీసింగ్‌కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మొత్తానికి.. మహిళల వస్త్రధారణపై శివాజీ వ్యాఖ్యలకు ప్రతిగా నాగబాబు చేసిన ఈ ఘాటైన వ్యాఖ్యలు సమాజంలో జరుగుతున్న మోరల్ పోలీసింగ్, లింగ వివక్షపై మరోసారి పెద్ద చర్చను తెరపైకి తెచ్చాయి. మహిళల స్వేచ్ఛ, గౌరవం, భద్రతపై ఆలోచించాల్సిన సమయం వచ్చిందని ఆయన చేసిన పిలుపు ప్రస్తుతం సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వస్తోంది.



# జర్నలిస్టుల అక్రమ అరెస్టులు ఆపాలి

**వారిని వెంటనే విడుదల చేయాలి: హరీశ్ రావు**



**హైదరాబాద్,డిసెంబరు27 (జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్ట్‌ల న్యాయమైన పోరాటానికి తమ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. 'జీవో 252 సవరణను డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్న జర్నలిస్ట్‌లను అక్రమ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం. స్తున్నాం. జర్నలిస్టులకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 26,000 అక్రిడిటేషన్ కార్డు లు ఇచ్చారు. రిపోర్టింగ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు అనే బేధం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారు కేసీఆర్. కానీ, రేవంత్ రెడ్డి అక్రిడిటేషన్ కార్డులను 10 వేలకు తగ్గిస్తామని చెప్పడం దుర్మార్గం. డెస్క్ జర్నలిస్ట్‌లకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పోల్చడం దారుణం. జర్నలిస్టుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తిగా మద్దతు తెలుపుతుంది. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో జర్నలిస్టుల తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం' అని ఎమ్మెల్యే వెల్లడించారు.

# అన్నమయ్య జిల్లాకు నష్టం లేదు

**వదంతులను ప్రజలు నమ్మవద్దు**
**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**అమరావతి,డిసెంబరు27 (జై భీమ్ న్యూస్):**

జిల్లాల పునర్విభజన పక్రియపై, ముఖ్యంగా అన్నమయ్య జిల్లాకు సంబంధించి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మీడియాకు ఓ వీడియో విడుదల చేసిన ఆయన.. పునర్విభజన అంశంలో జరుగుతున్న ప్రచారం తుది నిర్ణయాలు కాదని స్పష్టంచేశారు. జిల్లా ముక్కలు కాబోతోందంటూ వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలు, అవగాహనలేని ప్రచారం మాత్రమేనని పేర్కొన్నారు మంత్రి రాంప్రసాద్ రెడ్డి.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల ఆకాంక్షలు, అభిప్రాయాలను పూర్తిస్థాయిలో పరిగణలోకి తీసుకుని మాత్రమే నిర్ణయాలు తీసుకుంటారని మంత్రి తెలిపారు. రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంగానే కొనసాగుతుందని మంత్రి మరోసారి స్పష్టం చేశారు.. రాయచోటి ప్రజలు, నాయకులు ప్రభుత్వం పట్ల పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, జిల్లా కేంద్రం విషయంలో ఎలాంటి మార్పులు ఉండవని ఆయన భరోసా ఇచ్చారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతో ప్రజల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో, త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి జిల్లాలోని తాజా పరిస్థితిని వివరించి, సమస్యకు పరిష్కారం చూపుతామని.. ప్రజల అభిప్రాయానికే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, పరిపాలన మరింత మెరుగుపడేలా మాత్రమే పునర్విభజన మార్పులు ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. వదంతులు వ్యాప్తి చేసే అసత్య ప్రచారాలను ప్రజలు అప్రమత్తంగా గమనించాలని ఆయన కోరారు. ప్రభుత్వం తుది నోటిఫికేషన్ ప్రకటించే వరకు అనధికారిక ప్రచారాలను విశ్వసించవద్దని మంత్రి రాంప్రసాద్ రెడ్డి సూచించారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

**ఏడాది తరవాత పోలీసుల ఛార్జ్‌షీటు**
**23మందిపై అభియోగాలు..ఎ11గా నటుడు అల్లు అర్జున్**

**హైదరాబాద్,డిసెంబర్27(జై భీమ్ న్యూస్):**

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఏడాది తరవాత ఛార్జిషీట్ దాఖటు చేసి, మొత్తం 23 మందిపై అభియోగాలు మోపారు. ఛార్జిషీట్‌లో ఏ–11గా సినీ నటుడు అల్లు అర్జున్ పేరు చేర్చారు. 2024 డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల సమయంలో పుష్ప–2 బెనిఫిట్ షో కోసం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్దకు వచ్చిన చిత్ర కథానాయకుడు అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయడంతో రేవతి(35) అనే మహిళతోపాటు ఆమె కుమారుడు శ్రీతేజ(9) కింద పడిపోయి జనం కాళ్ల మధ్య నలిగిపోయారు. ఇద్దరూ తీవ్ర గాయాలతో స్పృహ తప్పారు. వెంటనే పోలీసులు వారిని పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. హుటాహుటిన ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తల్లి మృతిచెందారు. కుమారుడి పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్‌కు తరలించారు. పుష్ప–2 సినిమా చూసేందుకు మొత్తం నలుగురు కుటుంబ సభ్యులు రాగా... తల్లి కుమారుడు తొక్కిసలాటలో చిక్కుకున్నారు. వారిలో తల్లి మృత్యువాతపడటం విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

# మహిళా కమిషన్ విచారణకు నటుడు శివాజీ

**తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన నటుడు**
**కావాలనే కొందరు దుష్ప్రచారంపై ఆగ్రహం**

**హైదరాబాద్,డిసెంబరు27 (జై భీమ్ న్యూస్):**

నటుడు శివాజీ బుద్ధభవన్‌లో మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. హీరోయిన్స్‌ను ఉద్దేశించి శివాజీ చేసిన అభ్యంతర వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించిన మహిళా కమిషన్ వివరణ ఇవ్వాలని శివాజీకి నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో విచారణకు హాజరైన శివాజీ.. ఆ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. శివాజీ స్టేట్‌మెంట్‌ను మహిళా కమిషన్ రికార్డ్ చేసుకుంది. ఇప్పటికే ఈ అంశంపై సోషల్ మీడియా వేదికగా శివాజీ క్షమాపణలు చెప్పారు. అనుకోకుండా మాటలు దొర్లాయని మహిళా కమిషన్ ముందు శివాజీ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని నటుడు చెప్పినట్లు సమాచారం. కాగా.. ఇటీవల దండోరా చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరోయిన్‌ల వస్త్రధారణను ఉద్దేశించి నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దానిపై సోషల్ మీడియాలో స్పందించిన శివాజీ.. తాను అన్న మాటలను వెనక్కి తీసుకుంటున్నాను.. క్షమించాలని కోరారు. అయినప్పటికీ మహిళా కమిషన్ మాత్రం.. ఆ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాల్సిందే అంటూ నటుడికి నోటీసులు ఇచ్చింది. దీంతో శివాజీ వ్యక్తిగతంగా విచారణకు హాజరై.. మహిళా కమిషన్‌కు వివరణ ఇచ్చారు. అయితే తనకు బాగా కావాల్సిన వారు ఇంత కుట్ర చేస్తారని అనుకోలేదని నటుడు శివాజీ అన్నారు. నేను ఏం తప్పు చేశానని నా మీద ఇంత కోపం. ఎవరు ఎలాంటి దుస్తులు వేసుకుంటే నాకేంటి? ఇంతకు ముందు ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయలేదా? వారి మీద ఇలానే మాట్లాడారా? నేను ఎవరినీ నొప్పించాలని మాట్లాడలేదు. ఇటీవల చోటు చేసుకున్న సంఘటనల నేపథ్యంలో మాట్లాడేటప్పుడు తప్పులు దొర్లాయి. నాతో కెరీర్ మొదలు పెట్టిన వారికి నాపై కోపం ఉంది. నా వ్యాఖ్యల తర్వాత నన్ను ఇబ్బంది పెట్టాలని కొందరు జూమ్ మీటింగ్ పెట్టుకుని చర్చించారు. నాకు బాగా కావాల్సిన వారు ఇంత కుట్ర చేస్తారని అనుకోలేదు. సలహాలు ఇవ్వటం మానుకోవాలని నాకు అర్థమైందని శివాజీ అన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem





## అమ్మాయిలు, హీరోయిన్లు మీకు ఏ డ్రెస్ నచ్చితే అదే వేసుకోండి: నిర్మాత ఎస్కేఎన్

"అమ్మాయిలు, హీరోయిన్లు మీకు ఏ దుస్తులు సౌకర్యంగా, నమ్మకంగా అనిపిస్తే వాటినే ధరించండి. ఏ బట్టల సత్తిగాడి మాటలు వినాల్సిన అవసరం లేదు" అని సినీ నిర్మాత ఎస్కేఎన్ అన్నారు. నటుడు శివాజీ ఇటీవల హీరోయిన్ల దుస్తులపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. హీరోయిన్లు చీరలు ధరించాలని, అర్ధనగ్న దుస్తులు ధరించవద్దని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలు వివాదం కావడంతో ఆయన క్షమాపణలు చెప్పారు. యాంకర్ అనసూయ, గాయని చిన్మయి తదితరులు శివాజీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా కమిషన్ ఆయనకు నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచింది. ఈరోజు ఆయన విచారణకు హాజరయ్యారు. 'పతంగ్' చిత్రం సక్సెస్ మీట్‌లో నిర్మాత ఎస్కేఎన్... శివాజీ వ్యాఖ్యలపై వ్యంగ్యంగా స్పందించారు. ఈ సినిమాలో ఇన్‌స్టాగ్రామ్ పాప్యులర్ ఇన్‌ఫ్లుయెన్సర్, తెలుగమ్మాయి ప్రీతి పగడాల కథానాయికగా నటించారు. సక్సెస్ మీట్‌కు ఆమె జీన్స్, టాప్ ధరించి వచ్చారు. ఆ అమ్మాయిని చూసిన ఎస్కేఎన్, "ఏంటమ్మా మామూలు డ్రెస్ వేసుకొచ్చావ్, కొంచెం గ్లామర్‌గా రావొచ్చు కదా" అని వ్యాఖ్యానించారు. ఏ బట్టల సత్తిగాడి మాటలు వినవద్దని, అమ్మాయిలు తమకు నచ్చిన దుస్తులు వేసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ డ్రెస్ వేసుకుంటే బావుంటారు, ఈ డ్రెస్ వేసుకుంటే మరేమో అయిపోతారని లేదని, నమ్మకం అంతా మన హృదయంలో ఉంటుందని అన్నారు. ఏది జరిగినా మన మనసు మంచిదైతే బాగా ఉంటామని, మన ఆలోచనలు మంచివైతే మంచి జరుగుతుందని అన్నారు. దుస్తుల్లో ఏమీ ఉండదని వ్యాఖ్యానించారు.

## సల్మాన్ ఖాన్‌కు బర్త్ డే విషెస్ తెలిపిన మెగాస్టార్ చిరంజీవి

బాలీవుడ్ కండల వీరుడు, స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నేడు (డిసెంబరు 27) తన 60వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ఆయనకు సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "నా ప్రియమైన సోదరుడు సల్మాన్ ఖాన్‌కు 60వ పుట్టినరోజు శుభాకాంక్షలు. సల్లూ భాయ్.. ఈ ఏడాది మీకు అంతులేని ఆనందాన్ని, మంచి ఆరోగ్యాన్ని, మీరు అర్హులైన ప్రేమను అందించాలని కోరుకుంటున్నాను. మీరు తెరపై లక్షలాది మందికే కాదు, మాలాంటి స్నేహితులకు కూడా స్ఫూర్తిగా నిలిచారు. మరెన్నో ఏళ్లు మీరు సంతోషంగా ఉండాలి... మరెన్నో విజయాలు అందుకోవాలి" అని చిరంజీవి తన పోస్టులో పేర్కొన్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా సల్మాన్ తన పుట్టినరోజు వేడుకలను పన్వేల్‌లోని ఫామ్‌హౌస్‌లో కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు క్రికెటర్ ఎంఎస్ ధోనీ తన కుటుంబంతో పాటు, సంజయ్ దత్, టబు, కరిష్మా కపూర్, ఆదిత్య రాయ్ కపూర్, హ్యూమా ఖురేషి వంటి ఎందరో సినీ ప్రముఖులు హాజరై సందడి చేశారు. సల్మాన్ తన మేనకోడలు అయత్‌తో కలిసి కేక్ కట్ చేశారు. అయత్ పుట్టినరోజు కూడా ఇదే రోజు కావడం విశేషం. అనంతరం సల్మాన్ ఫామ్‌హౌస్ బయటకు వచ్చి, తన కోసం ఎదురుచూస్తున్న మీడియా ప్రతినిధులతో కలిసి క్రిస్మస్ థీమ్‌తో ఉన్న మరో కేక్‌ను కట్ చేసి వారికి పంచిపెట్టారు. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ కత్రినా కైఫ్, ఆయన బాడీగార్డ్ షేరా వంటి వారు ఎమోషనల్ పోస్టులు పెట్టారు. ఈ సందర్భంగా సల్మాన్‌కు గౌరవ సూచకంగా ముంబైలోని బాంద్రా-వర్లీ సీ లింక్‌ను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రస్తుతం ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





## నాకు మాత్రం అవి గొప్ప విజయాలే.. రష్మిక మందన్న

ఒక నటిగా తాను ఏ పాత్రనైనా చేయగలననే నమ్మకం ప్రేక్షకుల్లో కలగాలని కోరుకుంటున్నానని నటి రష్మిక మందన్న చెప్పారు. 'ఛావా', 'కుబేర', 'ది గర్ల్ ఫ్రెండ్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో ఈ ఏడాదిని విజయవంతంగా ముగించిన ఆమె, వరుస సినిమాలతో కెరీర్ జోరును కొనసాగిస్తున్నారు. త్వరలో 'మైసా' అనే నాయికా ప్రాధాన్య చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ ఏడాది అనుభవాలు, భవిష్యత్ ప్రయాణం గురించి ఆసక్తికరంగా మాట్లాడారు. 2025 తనకు ఎంతో గర్వంగా అనిపించే సంవత్సరమని చెప్పిన రష్మిక, ప్రతి ఏడాది ఇలాగే ఉంటుందనే గ్యారంటీ లేకపోయినా ఈ సంవత్సరం మాత్రం పూర్తిగా సంతృప్తినిచ్చిందని తెలిపారు. తాను చేసిన పనుల వల్ల కుటుంబం, స్నేహితులు సంతోషంగా ఉండటం తనకు మరింత ఆనందాన్ని ఇచ్చిందని, ప్రేక్షకుల నుంచి లభించిన ప్రేమ తనకు గొప్ప బహుమతిగా భావిస్తున్నానని పేర్కొన్నారు. తాను ముందుగా ఒక నటిని, ఎంటర్‌టైనర్‌ని అనే విషయాన్ని ఎప్పుడూ మర్చిపోనని చెప్పిన రష్మిక, ఒకే ఇమేజ్‌లో ఇరుక్కోకుండా విభిన్నమైన పాత్రలు చేయాలని కోరుకుంటున్నానని వెల్లడించారు. తనను కేవలం మంచి అమ్మాయి లేదా అమాయక పాత్రలకే పరిమితం చేయకుండా, నటిగా ఎదుగుతున్న వ్యక్తిగా ప్రేక్షకులు చూడాలని ఆశిస్తున్నానని చెప్పారు. అందుకే కథ నచ్చితే దర్శకులు, రచయితలపై పూర్తి నమ్మకంతో పని చేస్తానని స్పష్టం చేశారు. భాషతో సంబంధం లేకుండా పనిచేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపిన ఆమె, కన్నడ, తెలుగు, తమిళ, హిందీ పరిశ్రమలను సమాన గౌరవంతో చూస్తానని చెప్పారు. ఏ సినిమా అంగీకరించినా వందశాతం అంకితభావంతో పనిచేస్తానని, ప్రతి పరిశ్రమలోనూ అద్భుతమైన బృందాలతో కలిసి పనిచేయడం తన అదృష్టమని పేర్కొన్నారు. తన ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే సంతోషంగా ఉందని చెప్పిన రష్మిక, జీవిత అనుభవాల నుంచే ప్రతిదీ నేర్చుకున్నానని తెలిపారు. చిన్ననాటి నుంచి ఆందోళన, అభద్రతలతో పోరాడినా, వాటిని అధిగమిస్తూ నెమ్మదిగా ముందుకు సాగానని పేర్కొన్నారు. ఈ మార్పులు ఇతరులకు చిన్నవిగా అనిపించినా, తనకు మాత్రం అవి గొప్ప విజయాలేనని భావిస్తున్నానని రష్మిక చెప్పారు.